

రుషికొండలో వెంకన్న

రుషికొండ టీటీడీ ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న ఉత్సవమూర్తులు

వైకుంఠవాసునిగా సింహాచలేశుడు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన స్వామి

- తొలి దర్శనం చేసుకున్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు
- తెల్లవారుజాము నుంచే బారులు తీరిన భక్తులు
- స్వామి పల్లకిని మోసిన ఎమ్మెల్యేలు గంటా, పల్లా
- విస్తృత ఏర్పాట్లు చేసిన దేవస్థానం

సింహాచలం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):

ముక్కోటి ఏకాదశి సందర్భంగా సింహాచలంలోని వరాహ లక్ష్మీనార సింహస్వామి శుక్రవారం భక్తులకు వైకుంఠవాసుడిగా దర్శనమిచ్చారు. స్వామివారిని శుక్రవారం తెల్లవారుజామున ఒంటిగంటకే సుప్రభాతసేవతో మేల్కొలిపి ధూప సేవ, సేవాకాలం, నిత్యహోమం వంటి ప్రభాత ఆరాధనలు పూర్తిచేశారు.

ఆలయ అలంకారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని శంఖు, చక్ర, గదాయుధాలు, కటి హస్తాలు, సకల ఆభరణాలు, పరిమళ భరిత పుష్పమాలికలతో కాలుపైకాలు వేసుకుని కూర్చున్న రాజ భంగిమలో అలంకరించారు. అనంతరం బంగారు తొళ్ళక్కియాన్‌లో ఉత్సవమూర్తిని ఏడు మేలి ముసుగుల మధ్య ఉంచి, ఉభయ దేవేరులతో అధిష్ఠింపజేశారు. పండితుల వేద మంత్రోచ్చరణలు, సంకీర్తనలు, నాదస్వరాలపనలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ బేడా మండప తిరువీధి నిర్వహించారు. ఆ మార్గంలో పూజలు చేసి, ఒక్కో ముసుగును తొలగించారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఆలయ ఉత్తర ద్వారంలో ఆఖరి ముసుగును తొలగించి భక్తులకు వైకుంఠవాసుడిగా దర్శనాన్ని కల్పించారు. తిరువీధిలో స్వామి పల్లకిని ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు) దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు మోసి చామర సేవలందించారు. ఉత్తర ద్వారంలో అశోక్‌గజపతిరాజు కుటుంబసభ్యులకు తొలి దర్శనం కల్పించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు స్వామిని దర్శించుకున్నారు. ఆ తరువాత స్వామి వారిని ఉత్తర రాజగోపురంలో ప్రత్యేకంగా పుష్పాలతో తీర్చిదిద్దిన వేదిక పై ఉంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఉదయం 11.30 గంటల వరకు వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు. అనంతరం సింహగిరి మాడవీధుల్లో తిరువీధి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందపురం మండలం గోరింట గ్రామానికి చెందిన కోలాట బృందం శిరస్సున నీళ్ల బిందెలుంచుకుని చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యంలో సుమారు 300 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



సింహగిరిపై ఉత్తర ద్వార దర్శనంలో స్వామివారు



ఉత్తర ద్వారంలో దర్శనం కోసం క్యూలో భక్తులు

కైలాసగిరిపై బ్యాటరీ కార్ల దోపిడీ

- మనిషికి టిక్కెట్ రూ.50, ఒక్కో వాహన నిర్వాహకుడు వీఎంఆర్‌డీఏకి ఇచ్చేది మాత్రం నెలకు కేవలం రూ.10 వేలు

భారీగా ఆదాయం కోల్పోతున్న సంస్థ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖ మహా నగర ప్రాంత సంస్థ (వీఎంఆర్‌డీఏ) నిర్వహణలో ఉన్న కైలాసగిరిని కొందరు ఆదాయ వనరుగా మార్చుకొని లబ్ధి పొందుతున్నారు. దిగువ స్థాయి సిబ్బందితో కుమ్మక్కై సంస్థ ఆదాయానికి గండి కొడుతున్నారు.



కైలాసగిరిపై నడుపుతున్న బ్యాటరీ కారు

కైలాసగిరి వందల ఎకరాల విస్తీర్ణంలో ఉంది. వృద్ధులు, మహిళలు, పిల్లలు అంతా చూడాలంటే కాలినడకన వెళ్లలేకపోతున్నారు. దీనిని దళారులు ఆదాయంగా మార్చుకున్నారు. ముందుగా అక్కడ ఈ సమస్య ఉందని, వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఉపయోగపడేలా బ్యాటరీ కార్లు నిర్వహిస్తే బాగుంటుందనే వాదన తెరపైకి తీసుకువచ్చారు. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లేలా చేశారు. అదే సమయంలో పలువురు ప్రజా ప్రతినిధులతో ఫోన్లు చేయించి, బ్యాటరీ కార్లను పెట్టే ఆలోచన ఉంటే తమ వారికి అవకాశం ఇవ్వాలంటూ చెప్పించుకున్నారు. ఆ వెంటనే బ్యాటరీ కార్లను నడుపుతామని, వీఎంఆర్‌డీఏకు నెలకు రూ.10 వేలు ఆదాయం ఇస్తామంటూ కొందరు దరఖాస్తు చేసుకున్నారు. ఇది పర్యాటక సీజన్, పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తున్నందున తాత్కాలికంగా సమస్య పరిష్కారం అవుతుందనే ఆలోచనతో అధికారులు వాటికి ఆమోదం తెలిపారు. ప్రతి నెలా రూ.10 వేలతో పాటు జీఎస్టీ చెల్లించాలని, ఇంకా మరికొన్ని నిబంధనలు పెడుతూ బి.నూకేశ్వరరావు, కె.రాజశేఖర్ అనే వారికి చెరో బ్యాటరీ కారు నడుపుకోవడానికి అవకాశం ఇచ్చారు. గత నెల అంటే డిసెంబరు 5న అనుమతులు ఇచ్చారు. ఆ వెంటనే వారు రంగంలో దిగిపోయారు. బ్యాటరీ కారులో ఒకేసారి ఆరు నుంచి ఎనిమిది మంది వెళ్లేలా నడుపుతున్నారు. దీనికి ఒక్కొక్కరి నుంచి రూ.50 చొప్పున చార్జీ వసూలు చేస్తున్నారు. ఇలా రోజుకు నాలుగైదు వేల రూపాయలు సంపాదిస్తున్నారు. వారికి ఖర్చులు, వీఎంఆర్‌డీఏకి ఇవ్వాల్సిన మొత్తం వారం రోజుల్లోనే వస్తుండగా, మిగిలిన మూడు వారాల సొమ్ము మిగులుతోంది. వీఎంఆర్‌డీఏ సొంతంగా బ్యాటరీ కార్లు నడిపితే ఆ ఆదాయం అంతా ... మిగతా 6వ పేజీలో

ఇంటర్‌లో సంస్కరణలు మంచివే, కానీ...

ద్వితీయ సంవత్సరంలోనే పరీక్షలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచనపై భిన్నాభిప్రాయం

- పిల్లలపై ఒత్తిడి తగ్గుతుందన్న కొందరు అధ్యాపకులు
- ప్రభుత్వ కళాశాలల్లో ఇబ్బంది వస్తుందంటున్న మరికొందరు
- రెండేళ్లకు ఒకసారి పరీక్షలంటే చదువులు అటకెక్కుతాయని ఆందోళన



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఇంటర్మీడియట్ పరీక్షలలో సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఈ విషయంలో ఏకపక్షంగా కాకుండా ప్రజాభిప్రాయం సేకరించి, అందుకు అనుగుణంగా ముందుకువెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచన కార్యరూపం దాల్చినట్టయితే...వచ్చే విద్యా సంవత్సరం అంటే 2025-26 నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉండవు. ఆ మరుసటి విద్యా సంవత్సరం (2026-27) లో అంటే ద్వితీయ సంవత్సరంలో మాత్రమే పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు.

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) 'ప్లస్ 2'లో రెండో ఏడాదిలోనే పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుంది. ఈ విధానం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని, ఎక్కువ సమయం పోటీ పరీక్షలకు కేటాయించడానికి అవకాశం ఉంటుందని కొందరు అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. అయితే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు కొంత ఇబ్బంది వస్తుందని మరో లెక్చరర్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఎక్కువ మంది పరీక్షలకు కొద్దిరోజుల ముందే పుస్తకాలు తీస్తారని, అటువంటిది రెండేళ్లపాటు పరీక్షలు ఉండవంటే కొంత కష్టమేనని, ఈ విషయంలో తల్లిదండ్రులు చొరవ తీసుకోకపోతే ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు.

ఉమ్మడి ఏపీలోనే 2012-13లో సీబీఎస్‌ఈ సిలబస్‌కు అనుగుణంగా ఇంటర్ పుస్తకాలు మార్చారు. పరీక్షల విధానం మాత్రం ముఖ్యంగా ప్రశ్నపత్రాల తయారీ పూర్తిగా రాష్ట్ర ... మిగతా 6వ పేజీలో

రైళ్లకు పెరిగిన తాకిడి

సంక్రాంతి ప్రయాణాలు షురూ

- కిక్కిరిసిన రత్నాచల్ ఎక్స్‌ప్రెస్
- రద్దీగా సికింద్రాబాద్, చెన్నై, భువనేశ్వర్, హౌరా, బెంగుళూరు, ఎర్నాకులం రైళ్లు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):

సంక్రాంతి ప్రయాణాలు శుక్రవారం మొదలయ్యాయి. విద్యాలయాలకు సెలవులు ప్రకటించడంతో కుటుంబ సమేతంగా సొంత ఊళ్లకు బయలుదేరిన వారితో రైల్వే స్టేషన్ కిటకిటలాడింది. విశాఖ నుంచి విజయవాడ వెళ్లే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12717) కిక్కిరిసింది. రత్నాచల్ కోసం గంట ముందుగానే ప్రయాణికులు ... మిగతా 6వ పేజీలో



ప్లాట్‌ఫాంపై రత్నాచల్ రైలు వద్ద కిక్కిరిసిన ప్రయాణికులు



ఆర్టీసీ కాంప్లెక్సులో రద్దీ

కిటకిటలాడిన ద్వారకా కాంప్లెక్సు

- 174 ప్రత్యేక బస్సులు నడిపిన అధికారులు
- నేడు, రేపు కూడా రద్దీ కొనసాగుతుందని అంచనా

ద్వారకా బస్‌స్టేషన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):

సంక్రాంతి ప్రయాణికులతో ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్స్ శుక్రవారం కిటకిటలాడింది. వివిధ రవాణా సాధనాల ద్వారా విశాఖ వచ్చినవారు, చుట్టుపక్కల గల తమ స్వస్థలాలకు వెళ్లేందుకు ద్వారకా కాంప్లెక్సుకు చేరుకున్నారు. టిక్కెట్లు జారీచేసే కౌంటర్ల వద్ద బారులు తీరారు. ప్రయాణికుల రద్దీని గుర్తించిన అధికారులు అదనంగా మూడు కౌంటర్లు ఏర్పాటుచేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ... మిగతా 6వ పేజీలో

షర్మిల మౌన దీక్ష



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం సాయంత్రం జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఆమె నోటికి నల్ల గుడ్డ కట్టుకుని 40 నిమిషాలపాటు నిరసనను తెలియజేశారు.

- వార్త మెయిన్ ఎడిషన్‌లో...

మెడ్‌టెక్ జోన్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్

కేంద్ర సంస్థ పీఎస్‌ఏ నుంచి నిధులు

- ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్, కొత్త ఉత్పత్తులపై ఫోకస్
- భాగస్వాములుగా స్థానిక విద్యా సంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లకు అవకాశం

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):

నగర శివార్లలోని ఏపీ మెడ్‌టెక్ జోన్‌కు సైన్స్ టెక్నాలజీ క్లస్టర్ మంజూరైంది. భారత ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ (పీఎస్‌ఏ) కార్యాలయం దీనిని మంజూరు చేసిందని మెడ్‌టెక్ జోన్ ఎండీ జితేంద్ర శర్మ నగరంలో రెండు రోజులు జరిగిన డీప్ టెక్నాలజీ సదస్సుకు వచ్చినప్పుడు వివరించారు. మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని, దీనికి అవసరమైన నిధులు పీఎస్‌ఏ సమకూరుస్తుందన్నారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్‌లో ఇండస్ట్రీ 4.0, ఎలక్ట్రానిక్ (ఈ) వేస్ట్ మేనేజ్‌మెంట్, కొత్త ఉత్పత్తులపై దృష్టి పెడతారు. విశాఖపట్నంలో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), భారత్




హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్), ఏపీ మెడ్‌టెక్ జోన్, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, తూర్పు నౌకాదళం, హెచ్‌పీసీఎల్, ఫార్మా సిటీ వంటి అనేక పారిశ్రామిక సంస్థలు ఉన్నందున ఈ ప్రాంతంలో ఒక సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రధాని మంత్రి కార్యాలయానికి ప్రతిపాదనలు పంపగా ఈ సెంటర్ మంజూరైంది. స్థానిక విద్యా సంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లను ఇందులో భాగస్వాములుగా చేసుకుంటారు.

రోబో టెలీ సర్జరీపై పరిశోధనలు

మెడ్‌టెక్ జోన్‌లో మూడు అంశాలపై కొత్తగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఎక్కడో దూరంగా ఉన్న ప్రత్యేక వైద్య నిపుణులు 5జీ టెక్నాలజీ ద్వారా రోగిని చూస్తూ ఇక్కడ రోబో ద్వారా సర్జరీ చేస్తారు. కార్డియాలజీ, న్యూరో రంగాల్లో ప్రత్యేక వైద్యులు కొరత ఉన్నందున మెడ్‌టెక్ జోన్ దీనిపై దృష్టిపెట్టింది. ఇది అందుబాటులోకి వస్తే ఆపరేషన్ల కోసం వైద్యులు ప్రత్యేక విమానాల్లో ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం ఉండదు. అలాగే రోగులకు సంబంధించిన మెడికల్ రికార్డులను ఇంటిగ్రేడెడ్ ఎలక్ట్రానిక్ విధానంలో రూపొందించడానికి పరిశోధనలు జరుగుతున్నాయి.

వేడుక ఏదైనా.. సందర్భం ఎటువంటిదైనా

- వివాహ వార్షికోత్సవం
- స్వదేశీ, విదేశీయానం
- లీగల్ ప్రకటనలు
- పదవీ విరమణ
- శ్రద్ధాంజలి
- జన్మదినం
- షష్టిపూర్తి
- జయంతి
- వర్ధంతి
- క్లాసిఫైడ్స్



మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులకు ఖచ్చితంగా ఆంధ్రజ్యోతిలో ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేయండి

ఆంధ్రజ్యోతి

ప్రకటనల కొరకు సంప్రదించండి

9985411659


పద్మనాభంలో అనంతుని ఉత్సవ విగ్రహాల ఊరేగింపు


సింహాచలంలో స్వామివారి ఉత్సవమూర్తి ఊరేగింపు


రుషికొండ టీటీడీ ఆలయంలో బారులు తీరిన భక్తులు

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు


సింహగిరి దిగువన వెంకటేశ్వరస్వామి

- తెల్లవారుజాము 3 నుంచే ఉత్తర ద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు
- మధ్యాహ్నం వరకూ రద్దీ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

భీమునిపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని అన్ని వైష్ణవ, రామాలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు శుక్రవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము మూడు గంటల నుంచే భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాల వద్ద బారులు తీరారు. భీమిలి పట్టణంలోని పురాతన శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున రెండు నుంచి స్వామివారికి పంచామృత, ఫలరస, నదీ జలాలతో అభిషేకాలు జరిపారు. ఆలయ వంశపారంపర్య అర్చకుడు రొంపిచర్ల సింగరాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం బేడ మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగించారు.3.30 నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. భక్తుల రద్దీ దృష్ట్యా కొండ దిగువన ఏ విధమైన ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే కృష్ణా కాలనీ వెంకటగిరిపై గోదాదేవి పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వరాలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించారు. స్వామివారు వజ్ర కవచ అలంకరణతో దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు అప్పలాచార్యులు పర్యవేక్షణలో పూజలు జరిగాయి. మినీ స్టేడియం వద్ద ఉన్న ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున నాలుగు నుంచి భక్తులు దర్శనాలు చేసుకున్నారు. ఆలయ ప్రధానార్చకుడు శేషాచార్యులు పర్యవేక్షణలో ఈ దర్శనాలు జరిగాయి. బీచ్‌రోడ్‌లోని వారిజ ఆశ్రమంలో శ్రీలక్ష్మీ హయగ్రీవ మందిరంలోనూ భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించారు. అర్చకుడు శ్రీకాంత్ శర్మ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి.

రుషికొండ టీటీడీ ఆలయంలో..

సాగర్‌నగర్ : రుషికొండలో ఉన్న శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేకువజామున 3.30 నుంచి రాత్రి 10 గంటల వరకు రద్దీ కొనసాగింది. స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయంలోని దేవతామూర్తులను పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు, సేవకుల కోలాటాలు ఆధ్యాత్మిక శోభ తీసుకువచ్చాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయ ఏఈఓ జగన్మోహన్ ఆచార్యులు, సూపరింటెండెంట్ వెంకట రమణ, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, కిశోర్, శ్రవణ్ పర్యవేక్షించారు. అలాగే ఇస్కాన్ సాగర్‌నగర్ మందిరంలోనూ వైకుంఠ ఏకాదశి వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించారు. మాతాజీ నితాయిసేవని వైకుంఠ ఏకాదశి ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. రాధా దామోదర్‌ను వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారిగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం అఖండ హరి నామ సంకీర్తన జరిపారు.



ఆనందపురం : గంభీరంలో శరణ్య వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గంటా

ఎమ్మెల్యే గంటా పూజలు

ఆనందపురం :మండలంలోని గుడిలోవ రంగనాథ నారాయణేశ్వరస్వామి ఆలయం, పైడా ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న శరణ్య వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలు వైభవంగా నిర్వహించారు. రంగనాథ ఆలయంలో తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. గంభీరం పైడా ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శరణ్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. రెండు కిలోమీటర్లు క్యూలో ఉండి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్మాణ ధర్మకర్త పైడా కృష్ణప్రసాద్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శరణ్య వెంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఆలయ నిర్మాణ ధర్మకర్త పైడా కృష్ణప్రసాద్ దంపతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం అద్భుతమైన అనుభూతిని కలిగించిందన్నారు. ప్రతిఒక్కరూ భక్తిభావాలను అలవర్చుకుని సన్మార్గంలో నడవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో విశాఖను ఉన్నతంగా తీర్చిదిద్దనున్నట్టు చెప్పారు. తిరుపతిలో జరిగిన ఘటన బాధించిందన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నష్టపరి హారం ప్రకటించడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి కాంటాక్టు పద్ధతిలో తిరుపతి కొండపై ఉద్యోగం కల్పించే ఆలోచన చేస్తున్నారని తెలిపారు.

మధురవాడ : మధురవాడ పరిసరాల్లోని వైష్ణవాలయాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. మానం అంజనేయనగర్‌లోని లలిత త్రిపుర సుందరీ సమేత మహాకామేశ్వర స్వామి ఆలయంలో భద్రాద్రి రాముడ్ని ప్రత్యే కంగా అలంకరించి, భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. నగరంపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లను పలు పుష్పాలతో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. మిథిలాపురి వుడాకాలనీలోని కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలోనూ భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సింహాచలం : వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని సింహగిరిపై దేవస్థానం ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. నగరానికి చెందిన నిర్మలా నృత్య నికేతన్ విద్యార్థులు అప్పన్న భక్తుడు క్రిష్ణమయ్య రచించిన సంకీర్తనలకు బాణీలు కట్టి కూచిపూడి నృత్యం చేశారు. అలాగే భవదీయం హిందూ దేవాలయాల స్వచ్ఛంద సేవా సంస్థ, నాట్యారాధన మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, వెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు, నిత్య కళా క్షేత్ర డ్యాన్స్ అకాడమీ, శ్రీనివాస్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన నటరాజ సంగీత నృత్య కళాపీఠం, విరాట్ హిందూ సంఘాలకు చెందిన కళాకారులు శాస్త్రీయ నృత్యప్రదర్శనలు ఇచ్చారు. అలాగే సంగీత విభావరి, హరికథ గానం కూడా భక్తులను ఆకట్టుకున్నాయి.

వెంకన్న దర్శనానికి భక్తులు బారులు

అప్పన్నస్వామి పూదోటలోని పద్మావతి, అలిమేల్ మంగా సమేత వెంకటేశ్వరస్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. అర్చకులు వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేసి, శేష వాహనంపై స్వామివారి ఉత్సవమూర్తిని ఉభయ దేవేరులతో అధిష్ఠింపజేశారు. షోడశోపచారాలు సమర్పించిన తరువాత ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ఉత్తర ద్వారం లో దర్శనం కల్పించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

అనంత పద్మనాభుని సన్నిధిలో...

పద్మనాభం : పద్మనాభంలోని అనంత పద్మనాభుడి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున ఆలయ ప్రధాన అర్చకుడు సీతారామాంజనేయస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు పవన్‌కుమారాచార్యులు కుంతీమాధవస్వామి మూల విరాట్టునకు, అనంత పద్మనాభునికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. గోదా, రంగనాథులకు విశేష అర్చనలు, పూజలు చేసి బేడా సేవ నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో కూడిన అనంతుని ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. తరువత ఆలయ ప్రాకార మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై శ్రీదేవి, భూదేవి సమేత అనంతుని ఉత్సవ విగ్రహాలను నిలిపి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. సాయంత్రం భక్తుల కోలాట నృత్యాలతో బుట్టలతో పుష్పాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, దామోదరరావు, ఈఓ నానాజీబాబు, సర్పంచ్ పాప, పద్దు, తదితరులు పాల్గొన్నారు.


భీమిలి : శ్రీలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తుల రద్దీ


సింహగిరి కొండ దిగువన వెంకన్న దర్శనానికి బారులు తీరిన భక్తులు


భీమిలిలోని వారిజ ఆశ్రమంలో స్వామివారు

అప్పన్న సన్నిధిలో ప్రారంభమైన ధారోత్సవాలు

సింహాచలం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసోత్సవాల్లో అంతర్భాగంగా అప్ప న్న ఆలయంలో శుక్రవారం ధారోత్సవాలకు సంప్రదాయబద్ధంగా శ్రీకారం చుట్టారు. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు తరువాత ఉత్సవమూర్తిని గోదాదేవిగా అలంకరించి పల్లకిలో మాడవీధుల్లో తిరువీధిగా సింహగిరి ఈశాన్య దిక్కులోని పవిత్ర గంగధార వద్దకు తోడ్కొని వెళ్లారు. ధార వద్ద ప్రత్యేకగా పుష్పాలతో అలంకరించిన వేదికపై అమ్మవారిని ఉంచి స్నపన తిరుమంజనం జరిపారు. తరువాత విశేష అలంకరణ చేసి తిరుప్పావైలోని 26వ పాశురాన్ని విన్నవించారు.

కొనసాగుతున్న కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

విశాలాక్షినగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఏపీ స్టేట్ లెవెల్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏపీఎస్‌ఎల్‌ఆర్‌బీ) పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా కైలాసగిరి రిజర్వ్ పోలీసు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు కొనసాగుతున్నాయి. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలకు శుక్రవారం 600 మంది హాజరకావల్సి ఉండగా 300 మంది వచ్చారు. కాగా ప్రధాని పర్యటన నేపథ్యంలో ఈనెల 8న జరగాల్సిన పరీక్షలు శనివారానికి వాయిదా పడడంతో ఆ అభ్యర్థులంతా హాజరుకావాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. మోహనరావు, ఎస్పీ డీఎస్పీ బి.అప్పారావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఎస్పీ, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్‌లు టి.లక్ష్మి, కళ్యాణి పాల్గొన్నారు.

రైళ్లకు పెరిగిన తాకిడి

... 5వ పేజీ తరువాయి

స్టేషన్‌కు చేరుకోవడంతో ఎనిమిదో నంబరు ప్లాట్‌ఫారం జాతర వాతావరణం కనిపించింది. రైలు ప్లాట్‌ఫారం పైకి చేరిన వెంటనే ప్రయాణికులు ఒకేసారి బోగీల్లో ఎక్కేందుకు యత్నించడంతో కొద్దిపాటి తొక్కిసలాట జరిగింది. దీంతో పిల్లాపాపలతో ఉన్నవారు ఇబ్బందిపడ్డారు.ఈ నేపథ్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రయాణికులు క్రమ పద్ధతిలో కోచ్‌లోకి ప్రవేశించే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. రత్నాచల్‌తో పాటు సికింద్రాబాద్ వైపు వెళ్లే గోదావరి, విశాఖ, గరీబ్‌రథ్, నాందేడ్, కాచీగూడ, ఫలక్‌నుమా, కోణార్క్, ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లు, హౌరా వెళ్లే ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, మెయిల్, ఫలక్‌నుమా, కోరమండల్, యశ్వంత్‌పూర్ వంటి రెగ్యులర్ (ప్రతిరోజు) రైళ్లు, చెన్నై వెళ్లే మెయిల్, బొకారో, బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, హౌరా-యశ్వంతపూర్ వంటివి కిటకిటలాడాయి.

కిక్కిరిసిన బొకారో ఎక్స్‌ప్రెస్

సంక్రాంతి ప్రయాణికులతోపాటు శబరిమలై భక్తుల తాకిడి కూడా తోడవడంతో బొకారో ఎక్స్‌ప్రెస్ (13351) అత్యంత రద్దీగా కనిపించింది. ఈ రైల్లో రిజర్వేషన్ కోచ్‌లు సాధారణ బోగీలను తలపించాయి. ఏసీ కోచ్‌లలోనూ దాదాపు అదే పరిస్థితి ఏర్పడింది. నిరీక్షణ జాబితా టికెట్లు పొంది ప్రయాణ సమయానికి బెర్తు ఖరారు కాని వారు జరిమానా చెల్లించేందుకు సిద్ధం కావడంతో ఏసీ కోచ్‌లలోనూ పరిమితికి మించి ప్రయాణించారు.

కిటకిటలాడిన ద్వారకా కాంప్లెక్సు

... 5వ పేజీ తరువాయి

శ్రీకాకుళం, విజయనగరం నాన్‌స్టాప్ సర్వీసుల కౌంటర్లు ఎక్కువ రద్దీగా ఉన్నాయి.

174 ప్రత్యేక సర్వీసులు

ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు శుక్రవారం 174 ప్రత్యేక సర్వీస్‌లు నడిపారు. దూర ప్రాంతాలైన హైదరాబాద్ 22, విజయవాడ 35, రాజమండ్రి 21, కాకినాడ 19, అమలాపురం 2, భీమవరానికి 2 ప్రత్యేక సర్వీసులు నడిపారు. అలాగే జోన్ పరిధిలోని పార్వతీపురం 10, రాజాం 5, పాలకొండ 5, శ్రీకాకుళం 20, ఇచ్ఛాపురం 10, టెక్కలి 8, పాతపట్నం 2, సోంపేట 7, మందస 2, నరసన్నపేట 4 చొప్పున ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేశారు. శని, ఆదివారాల్లో మరింత రద్దీ ఉండవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు బస్సులు సమకూర్చుకుంటున్నట్టు రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు. ప్రయాణికుల డిమాండ్ ఉంటే రాత్రి కూడా బస్సులు నడుపుతామని పేర్కొన్నారు.

కైలాసగిరిపై బ్యాటరీ కార్ల దోపిడీ

... 5వ పేజీ తరువాయి

సంస్థకే వస్తుంది. లేదంటే వేలం వేసి ఇచ్చినట్టయితే పోటీ వల్ల ఎక్కువ ఆదాయం వస్తుంది.

వేలం వేయాలని డిమాండ్

కైలాసగిరిపై బ్యాటరీ కార్ల వల్ల వీఎంఆర్‌డీఏ ఆదాయం కోల్పోతున్నదని, వాటికి వేలం వేయాలని వీఎంఆర్‌డీఏ అధికారులను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కోరారు. ప్రస్తుతం అనుమతి పొందిన వారిలో ఒకరు బ్యాటరీ కారు నడపడం లేదని కూడా ఆరోపించారు.

షోకాజ్ నోటీసుల జారీ
- విశ్వనాథన్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

బ్యాటరీ కార్లు నడపడానికి అనుమతి తీసుకున్న వారికి ప్రస్తుతం షోకాజ్ నోటీసు జారీ చేశాము. వారి నుంచి వివరణ తీసుకుంటాము. ఆదాయ వివరాలు పూర్తిగా తెలుసుకొని తదుపరి చర్యలు తీసుకుంటాము.

ఇంటర్‌లో సంస్కరణలు మంచివే, కానీ...

... 5వ పేజీ తరువాయి

విద్యా శాఖ ఆదేశాలకు లోబడే జరుగుతుంది. అయితే జాతీయ స్థాయిలో కేంద్రం అమలు చేస్తున్న నూతన విద్యా విధానం అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధానం ఏపీలో వచ్చే ఏడాది నుంచి ప్రవేశపెట్టేందుకు సంస్కరణలు అమలుచేస్తున్నారు. కొత్త విధానం వల్ల ప్రశ్నపత్రంలో సంక్షిప్త ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. నూతన విధానం వల్ల పిల్లలపై భారం తగ్గుతుందని నారాయణ విద్యా సంస్థల ఏజీఎం రామలింగేశ్వరరావు అన్నారు.

తెలుగు, హిందీ, సంస్కృతం సబ్జెక్టులకు ముప్పు?

ఇంటర్‌లో సంస్కరణల వల్ల లాంగ్వేజస్‌కు కొంత ఇబ్బంది వస్తోందని భాషా అధ్యాపకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఫస్ట్ లాంగ్వేజ్‌గా ఇంగ్లీషు యథావిధిగా ఉంటుంది. రెండో లాంగ్వేజ్‌గా ఏపీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తెలుగు, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంవత్సరాల్లో సంస్కృతం, అక్కడక్కడా హిందీ తీసుకుంటున్నారు. వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్న సంస్కరణల మేరకు సెకండ్ లాంగ్వేజ్ కింద తెలుగు / సంస్కృతం / హిందీలే కాకుండా ఫిజికల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ సైన్స్..ఇలా మరికొన్ని సబ్జెక్టులను ఆప్షన్‌గా తీసుకోవచ్చు. అదే జరిగితే కళాశాలల్లో తెలుగు / సంస్కృతం / హిందీ చదివే పిల్లల సంఖ్య తగ్గిపోతుందని తద్వారా తమ పోస్టులకు ముప్పు ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.

రెండేళ్లకు ఒకసారి పరీక్షలు వల్ల కొంతమేర ఇబ్బందే..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పిల్లలకు రెండేళ్లకొకసారి పరీక్షల వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయనే వాదనను ప్రభుత్వ లెక్చరర్లు వినిపిస్తున్నారు. ఏటా పరీక్షలంటేనే కొందరు పిల్లలు చదవడం లేదని, పరీక్షలకు వారం, పది రోజుల ముందు పుస్తకాలు తీస్తుంటారని గుర్తుచేశారు.అటువంటిది రెండో ఏడాది చివరిలో పరీక్షలు రాయడానికి ఇటువంటి విద్యార్థులు ఇబ్బంది పడతారంటున్నారు. పిల్లలపై ఒత్తిడి తగ్గించడం మంచిదేకానీ ముందుగా వారిలో కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా పాఠశాల విద్యా శాఖలో సంస్కరణలు అమలు చేసి, తరువాత ఇంటర్‌లో సంస్కరణలు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు.

సంస్కరణలు మంచివే
- మురళీధర్, ఆర్‌ఐవో, విశాఖపట్నం

ప్రస్తుతం ఇంటర్‌లో ప్రథమఏడాదిలో ఐదు పేపర్లు, రెండో సంవత్సరంలో ఐదు పేపర్లు ఉన్నాయి. ప్రతి సబ్జెక్టుకు 100 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నాం. సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ద్వితీయ ఏడాదిలో 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉన్నాయి.నూతన విధానం వల్ల ప్రథమ ఏడాది పరీక్షలు ఉండవు. ద్వితీయ ఏడాది ఐదు సబ్జెక్టులకు సంబంధించి 500 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి సబ్జెక్టులో 80 మార్కులకు థియరీ, 20 మార్కులకు ఇంటర్నల్ అసెస్‌మెంట్ ఉంటుంది. ఈ విధానం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది.

బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్టు

సబ్బవరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బాలికను కిడ్నాప్ చేసి, మూడు నెలల నుంచి తప్పించుకు తిరుగుతున్న నిందితుడ్ని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పరవాడ డీఎస్పీ సత్యనారాయణ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. సబ్బవరం మండలం గంగవరం గ్రామానికి చెందిన తమ కుమార్తె (14) కనిపించడం లేదంటూ తల్లిదండ్రులు గత ఏడాది అక్టోబరు 21 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యంగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పతివాడ మహేశ్ అనే వ్యక్తి (విజయనగరం పట్టణంలోని సాలిపేటకు చెందిన ఇతను కొంతకాలం నుంచి గంగవరంలో ఎక్స్‌కవేటర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు) బాలికను బైక్‌పై తీసుకుపోయినట్టు సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా గుర్తించారు. అనంతరం అదృశ్యం కేసును కిడ్నాప్ కేసుగా మార్చారు. నిందితుడి బంధువులు, స్నేహితుల ఫోన్లపై నిఘా పెట్టారు. మహేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు మకాం మారుస్తూ, వేరే వ్యక్తుల ఫోన్ల నుంచి బంధువులకు వాట్సాప్ కాల్స్ చేస్తూ పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఇటీవల తన పేరుతో సిమ్ తీసుకుని మొబైల్ ఫోన్ వాడుతున్నట్టు పోలీసులు గుర్తించారు. సాంకేతికత సాయంతో పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈవిషయం తెలుసుకున్న మహేశ్ శుక్రవారం బాలికను గ్రామానికి సమీపంలో విడిచిపెట్టి పారిపోతుండగా అసకపల్లి వద్ద పోలీసులు పట్టుకున్నారు.బాలికను విచారించగా.. మహేశ్ తనను పెళ్లి చేసుకున్నాడని, శారీరకంగా ఒక్కటయ్యామని చెప్పింది. దీంతో నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు అత్యాచారం, బాల్య వివాహాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. బాలికను తీసుకెళ్లడానికి సహకరించిన ఆమె పెద్దమ్మ కుమారుడు పరారీలో ఉన్నాడు.బాలిక తనతో పాటు ఇంటిలో నుంచి 30 తులాల బంగారం తీసుకెళ్లలేదని తమ విచారణలో తేలిందని, ఆ బంగారాన్ని బాలిక పెద్దమ్మ కుమారుడు చోరీ చేసినట్టు నిర్ధారణ అయ్యిందని డీఎస్పీ చెప్పారు.

చిట్టివలస జీవీఎంసీ పాఠశాల తనిఖీ

తగరపువలస, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల పనితీరును పరిశీలించే సామాజిక తనిఖీ బృందం శుక్రవారం చిట్టివలస అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలను సందర్శించింది. బృంద సభ్యులు బి. సతీశ్, డి. తిరుమలరావు, ఎం. నాగరాజు పాఠశాలలో జరిగిన, జరుగుతున్న నిర్మాణాలను, విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, సర్వశిక్షాభియాన్ అందిస్తున్న వివిధ పథకాలను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, భోజనాలు చేసి నాణ్యతను పరిశీలించారు.పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వై. జగన్నాథస్వామి, విద్యా కమిటీ చైర్‌పర్సన్ ఇప్పాక వరలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

భీమునిపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ది సన్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీలావణ్య జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.భోగి మంటలు, అష్టలక్ష్ములు, బండ్ల వేషాలు, సోదెమ్మ, హరిదాసు, కొమ్మదాసరి, జంగమయ్య, తప్పెటగుళ్లు, కోలాటం, కోయ డ్యాన్స్‌లు, బొమ్మల కొలువు, శకుంతల, విష్ణుమూర్తి, లక్ష్మీదేవి, గోదా రంగనాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. పులివేషాలు, కర్రసాము ఆకట్టుకున్నాయి.

పద్మనాభం రూరల్ : పద్మనాభంలోని అనంత పద్మనాభస్వామి ఆలయం ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని గుడిలోవకు చెందిన సరస్వతీ విద్యావిహార్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, ఎంపీడీవో విజయకుమార్, ఆలయ ఈవో నానాజీబాబు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా అడుగులు

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

మధురవాడ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రం ఆర్థిక సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన ఏడో వార్డు ఎన్‌జీఓ కాలనీలో రూ.5 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మతో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే నాటికి రాష్ట్రం 16 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో ఉందన్నారు. చంద్రబాబు తన అపార అనుభవంతో సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారన్నారు. త్వరలోనే చంద్రంపాలెం విద్యార్థుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే ఏడో వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు.కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ మాట్లాడుతూ వార్డులో పాత గ్రామాలు కూడా ఉండడంతో కాలనీలకు, పాత గ్రామాలకు సమానంగా అభివృద్ధి పనులు చేయడానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే గంటా 5, 6, 7 వార్డుల పారిశుధ్య కార్మికులకు నాగోతి సత్యనారాయణ సమకూర్చిన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, కూటమి నాయకులు మొల్లి లక్ష్మణరావు, నాగోతి సూర్యప్రకాశరావు,కానూరి అచ్చుతరావు, మామిడి దుర్గారావు, నాగోతి శివాజీ, కలివేల్పు సూరిబాబు, పిళ్లా నరసింగరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి నర్సినాయుడు, గరే గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన లొడగలవానిపాలెం సర్పంచ్

ఆనందపురం : మండలంలోని లొడగలవానిపాలెం సర్పంచ్ లొడగల రాజేశ్వరి, ఆమె భర్త, మాజీ సర్పంచ్ లొడగల రమణ టీడీపీలో చేరారు. శుక్రవారం వారు నగరంలోని ఎంవీపీ కాలనీలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. వైసీపీకి చెందిన వారిద్దరికీ ఎమ్మెల్యే టీడీపీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు.

'ప్రతిపక్షాల విమర్శలు సరికాదు'

భీమునిపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : తిరుపతిలో అనూహ్యంగా జరిగిన విషాద సంఘటనను కూడా ప్రతిపక్షాలు రాజకీయం చేయడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నూకరాజు అన్నారు. శుక్రవారం ఆయన టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు టోకెన్లు అందించే సమయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని, ఇది దిగ్భ్రాంతికరమైన సంఘటనన్నారు.బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

అధ్యాపకులకు ముగిసిన శిక్షణ

సాగర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులకు గీతం వర్సిటీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా మెషిన్ లెర్నింగ్ ఆధారిత సిగ్నల్ ప్రాసెసింగ్, సైబర్ సెక్యూరిటీ అల్గారిథమ్స్‌పై నిర్వహిస్తున్న శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో గీతం వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి. గుణశేఖరన్, ఐఐటీ గువహటి ఈఈఈ ప్రొఫెసర్ హనుమంత్ సింగ్ షెకావత్, రవికుమార్, పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త రామారావుకు సన్మానం

తగరపువలస, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కళా రంగం, వైద్య రంగంలో కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక వైద్యుడు కంచుబోయిన రామారావును పలువురు కళాకారులు ఆయన వైద్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. విశాఖకు చెందిన ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పాడ అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోసూరి రాంబాబు, కళాకారులు మునుకొండ సత్యారావు చిన్న, నిమ్మకాయల అప్పలరాజు, ఆళ్ల రామకృష్ణ, బి. సంధ్య పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి కుర్చీలు వితరణ

ఆనందపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పీహెచ్‌సీకి వెల్లంకి ఎస్‌బీఐ సహకారంతో హైదరాబాద్‌కు చెందిన అవేర్ గ్రూప్ రోగులకు ఉపయోగపడే వస్తు సామగ్రిని శుక్రవారం వితరణగా అందించారు. రోగుల వెయిటింగ్ చైర్స్ రెండు, ఆటో క్లేవ్ ఒకటి, బేబీ వార్మార్ ఒకటి, ఇంజక్షన్ ట్రాలీ, ఆధునిక బిపి ఆపరేటర్స్ రెండు, ఒక పేషెంట్ టేబుల్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ వెల్లంకి బ్రాంచ్ మేనేజర్ కె. వెంకట శ్రీధర్, అవేర్ సంస్థ చైర్మన్ జి. మాధవన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వరణ్, స్థానిక వైద్యుడు గంగునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ రేపు

భీమునిపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పురస్కరించుకుని ఈనెల 12న మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించనున్నట్టు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్), పట్టణ ప్రెస్‌క్లబ్ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు ప్రకటన విడుదల చేశారు. ఆ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు బీచ్ రోడ్ పైలాన్ వద్ద ఈ పోటీలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు 73869 56633, 70135 76546 సెల్ నంబర్లను సంప్రతించి, పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే సోమవారం తెల్లవారుజామున బీచ్‌రోడ్ పైలాన్ వద్ద భోగి మంట నిర్వహించనున్నామన్నారు.

నామాల స్వామికి ముక్కోటి ప్రణామాలు

» ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం వైష్ణవాలయాలకు క్యూ కట్టిన భక్తులు » ప్రత్యేక అలంకరణలో శ్రీవారు


పెదవాల్తేరు : యోగ నారాయణ అలంకారంలో వేంకటేశ్వర స్వామి


వెంకోజీపాలెం : పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


ఆరిలోవ : శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరుడు


ఎంవీపీ కాలనీ : పుష్ప మాలాంకృతుడై దర్శనమిస్తున్న నామాల స్వామి

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉత్తరద్వార దర్శనం కోసం వైష్ణవాలయాల్లో గురువారం భక్తులు పోటెత్తారు. గోవింద నామ స్మరణంతో ఆలయాలు కిటకిటలాడాయి. శ్రీమహా విష్ణువుకు ప్రీతిపాత్రమైనది, మూడు కోట్ల దేవతలు భూమిపై సంచరించే ఏకైక పర్వదినం ముక్కోటి ఏకాదశి కావడంతో ప్రత్యేక పూజలకు నిర్వాహకులు వినూత్న ఏర్పాట్లు చేపటారు.ఎంఎంటీసీ కాలనీలోని శ్రీజగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం (కడప పుష్పగిరి)శ్రీ త్రిమూర్తిక ఆలయంలో ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు తెల్లవారు జాము నుంచి బారులు తీరారు. అధిక శాతం భక్తులు రావడంతో క్యూ రోడ్డుపైకి చేరిం ది. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆలయ కార్యదర్శి డాక్టర్ ఎం.సావిత్రి, కోశాధికారి కె.సుబ్బరాయుడు, సుమన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. తెల్లవారు జాము 4 గంటల నుంచి స్వామివారి ఉత్తర ద్వార దర్శనంతో పాటు శ్రీవారి దివ్యదర్శన భాగ్యాన్ని ఎటువంటి ఆటంకం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో భక్తులకు కల్పించారు. నగరంలో 365 రోజులు ఉత్తర దిశగా దర్శనమిచ్చే ఈ ఆలయంలో స్వామిని ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వైభవంగా అలంకరించారు. శీఘ్రదర్శనం, సర్వదర్శనమని రెండు విభాలుగా విడదీసి భక్తులకు దర్శనం సులువుగా దర్శనాలు ఏర్పాటు చేశారు. ప్రధానార్చకులు వెంకటరమణాచార్యులు, గోపాలకృష్ణ, వంశీకృష్ణ, ఇతర పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ బి.సన్యాసిరావు, శివరాం తదితరులు పాల్గొన్నారు. హెచ్‌బీ కాలనీలోని శివాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిపూజలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కొత్త వెంకోజీపాలెంలోని శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక దర్శనాలు కల్పించారు. గ్రామ సేవా సంఘం ఆధ్వర్యం లోఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగు జాగ్రత్తలను తీసుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు కిషోర్‌శర్మ ప్రత్యేక అభిషేకాలు జరిపారు.

ఆరిలోవ...

ఆరిలోవ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పరిసర ప్రాంతాల్లోని వైష్ణవ ఆలయాలకు భక్తులు క్యూ కట్టారు. వేకువ జాము నుంచి ఆలయాల్లో సందడి కనిపించింది. చినగదిలి లోని శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేంకటనరసింహచారి ధర్మచారి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ సిబ్బంది కల్పించారు. అలాగే అరిలోవ ఎస్టీ కాలనీలో వెలిసిన వేంకటేశ్వర ఆలయం, పాత డెయిరీ ఫారానికి సమీపంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు బారులు తీరారు. దీంతో ఆయా ఆలయాల వద్ద సందడి నెలకొంది.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక ఆరో సెక్టరులోని వేంకటేశ్వర స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు కిక్కిరిశారు. తెల్లవారు జాము నుంచే భక్తులు క్యూ కట్టారు. భక్తులు సమర్పించిన వెండితో పద్మావతి అమ్మవారికి వెండి పాదాలు, చీర, శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు సర్వాంగ కవచాలతో అలంకరించారు. వివిధ రకాల పుష్పాల భారీ దండలతో స్వామివారికి విశేష అలంకరించారు. ఆలయ అర్చకులు లక్ష్మణస్వామి, శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ప్రసాదరావు, కమిటీ కార్యవర్గ సభ్యులు గౌరీ శంకర్, లక్ష్మీనారాయణ, జగన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరులో..

పెదవాల్తేరు :పెదవాల్తేరులోని వేంకటేశ్వర స్వామి దేవాలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్తర ద్వార దర్శనానికి వచ్చారు. సాయంత్రం స్వామి వారిని లాసన్స్ బే కాలనీ, ఉషోదయ జంక్షన్, రామలక్ష్మి ఆపార్ట్‌మెంట్, పెదవాల్తేరు ప్రాంతాల్లో ఊరేగించారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ తదితరులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఆదినారాయణ, ఏఈవోలు అల్లు జగన్నాథం, కె.గాయత్రి, ప్రధాన అర్చకులు సూర్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు ఆధిక సంఖ్యలో బక్తులు పాల్గొన్నారు.


కల్యాణమండపం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

కల్యాణ మండపం ప్రారంభం

మద్దిలపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) :శివాజీపాలెం చిన్నపోలమాంబ ఆలయం వద్ద శ్రీకృష్ణ సేవాసంఘం నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రజలు తమ శుభ కార్యాలు నిర్వహించుకోవడానికి సంఘం కల్యాణ మండపాన్ని నిర్మించుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బొట్టా వెంకటరమణ, దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, కోడిబోయిన ఆనంద్, శ్రీకృష్ణ సేవా సంఘం కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

11 నుంచి సంక్రాంతి సంబరాలు


పూజలు నిర్వహిస్తున్న జీవీఎల్ నరసింహారావు, పాల్గొన్న ముద్దు కృష్ణ ప్రసాద్, రామకోటయ్య తదితరులు

మద్దిలపాలెం, జనవరి10(ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు మహా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్టు మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు తెలిపారు. ఏయూ మైదానంలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగర ప్రజలకు పల్లె వాతావరణం ఉట్టి పడేలా ఈ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 11న ముగ్గుల పోటీలు, 12న కోలాటం పోటీలు, 13న భోగి మంటలు, భోగిపండ్ల వేడుక, 14న పతంగుల పండుగ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్బీఐ, ఆర్థిక శాఖాదికారులు పాల్గొని ఆర్థిక నేరాలపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తారన్నారు. సంబరాల్లో పాల్గొనే కవులు, కళాకారులకు ఘన సత్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త ముద్దు కృష్ణప్రసాద్, రామకోటయ్య, లక్ష్మీనారాయణ, వీరుమామపాల్గొన్నారు.

శభాష్.. అమేయ

» 'నేషనల్ యూత్ ఐకాన్' అవార్డుకు ఎంపిక
» శాస్త్రీయ నృత్యంలో రాణిస్తున్న బాలిక
» 2021లో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్



రోలుగుంట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నిండుగొండ గ్రామానికి చెందిన శాస్త్రీయ నృత్య కళాకారిణి లగుడు అమేయ 'నేషనల్ యూత్ ఐకాన్' అవార్డుకు ఎంపికయ్యింది. ఈ నెల 12వ తేదీన న్యూఢిల్లీలో జరగనున్న కార్యక్రమంలో అవార్డును స్వీకరించనున్నది. ప్రస్తుతం విశాఖలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న లగుడు అమేయ.. నాలుగేళ్ల వయసులోనే కాలిక గజ్జె కట్టి నాట్యంలో అరగేంట్రం చేసింది. ఆరేళ్ల వయసులో రెండున్నర గంటపాటు ఏకధాటిగా నృత్య ప్రదర్శన చేసి అబ్బురపరిచింది. అనంతరం దేశవిదేశాల్లో వందలాది ప్రదర్శనలు ఇచ్చింది. 2021లో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు ఎంపికైంది. తాజాగా 'నేషనల్ యూత్ ఐకాన్' అవార్డు వరించింది. దేశవ్యాప్తంగా వ్యాపారం, సామాజిక సేవ, క్రీడలు, విద్య, ఆరోగ్యం, మానవ హక్కులు, శాంతి, యువత సాధికారత, వినోదం, దాతృత్వం, కళలు వంటి విభిన్న రంగాల్లో విశేష ప్రతిభ చూపుతున్న30 మంది యువతీ యువకులను ఈ అవార్డుకు ఎంపికచేయగా, వీరిలో అమేయ ఒకరు కావడం విశేషం.

బీసీలకు ప్రాధాన్యం కల్పించాలి

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఏయూలో ఉన్నత పదవుల్లో నియామకాల్లో ప్రతిభావంతులైన బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు కోరారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో బీసీ నేతలు ఏయూ వీసీ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ధనుంజయరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశన శంకరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు చెందిన బీసీల సమర్థత, నైపుణ్యాలనుసద్వినియోగం చేసుకుంటూ వారికి సముచిత స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ విశ్వనాథ్, పూర్ణ చంద్రరావు, క్రాంతి కుమార్, గొర్లె శ్రీనివాసులు నాయుడు, డాక్టర్ హెచ్.లక్ష్మణరావు, సూరిబాబు, పట్నాయక్, వివిధ బీసీ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

మౌనికకు ఎమ్మెల్యే అభినందనలు


క్రికెటర్ మౌనికను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ఎంవీపీ కాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : క్రికెట్‌లో ప్రతిభ చూపిస్తున్న గంట మౌనికను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఎంవీపీ కాలనీలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం అభినందించారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఎస్ జీఎఫ్ అండర్-19 బాలికల విభాగంలో విశాఖపట్నం, కృష్ణా జిల్లా మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విశాఖ జట్టు విజయం సాధించింది. అనంతరం జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైన విశాఖకు చెందిన నలుగురు బాలికల్లో మౌనిక ఒకరు. మౌనిక 13వ వార్డు పరిధిలోని రామకృష్ణాపురం నివాసి. తోటగరువులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. మరిని విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు.కార్యక్రమంలో టీడీపీ 12 వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, నేతలు ఒమ్మి పోలరావు, బాలిక తండ్రి గంట శ్రీను, కోచ్ కోరాడ శంకర్ పాల్గొన్నారు

అలరించిన సంక్రాంతి వేడుకలు


సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోసంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ గ్రేటర్ విశాఖ 15వ వార్డులోని పాత వెంకోజీపాలెం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య పాల్గొని ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి, ఉపాధ్యాయులు,స్కూల్ కమిటీ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరిపారు. రంగవల్లులు, భోగిమంటలు, గొబ్బెమ్మలు, గాలి పటాలుఎగురవేయడం, వివిధ పాటలు, నృత్యాలతో విద్యార్థులు ఆనందోత్సాహాలతో గడిపారు. రంగురంగుల ముగ్గులను వేసి, వాటిపై బొబ్బెమ్మలను ఉంచి వాటి చుట్టూ పాటలు పాడుతూ తిరుగుతూసందడి చేశారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, ఎం.వెంకటప్పారావు, ఎస్.సుధాకర్, పాఠశాల సిబ్బంది బి.రమాదేవి, టి.శ్రీలక్ష్మి, ఎం.అరుణ, జి.రాము, టి.జగన్నాథం, ఆర్.రాధాలక్ష్మి పాల్గొన్నారు.

అలాగే హెచ్‌బీకాలనీలోని శ్రీశారదా విద్యానిలయం, ఇసుకతోట శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య ప్రిన్సిపాల్ ఎన్.రమణి, ఇతర సిబ్బంది, శారదా విద్యానిలయం కరస్పాండెంట్ శ్రీనివాస్, త్రినాథ్‌పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ : స్థానిక ఎస్సెస్వీ గురుకులంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేశారు. హరిదాసు, రైతు, పురోహితుడు, వేంకటేశ్వరస్వామి, పద్మావతి అవతారాల్లో అలరించారు. బొమ్మల కొలువు, విష్ణుసహస్ర నామాలాపన, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. బాల బాలికలు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


భోగి మంటల వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయుల సందడి

నుయ్యి స్థలాన్ని ఇప్పించండి

» ఎమ్మెల్యే, జడ్సీలకు శ్రీసీతారామా సేవా సంఘం ప్రతినిధుల వినతి


ఎమ్మెల్యే రామకృష్ణబాబుకు సమస్య వివరిస్తున్న సంఘం నేతలు

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ పరిధిలోని 15వ వార్డు పాత వెంకోజీపాలెంలోని శ్రీసీతా రామ సేవా సంఘానికి సంబంధించిన పెద్ద నుయ్యి, దానికి ఆనుకొని ఉన్న రెండు సెంట్ల స్థలాన్ని సంఘానికి ఇప్పించాలని సంఘం పెద్దలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జోన్-3 జోనల్ కమిషనర్ శివప్రసాద్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. తాతముత్తాతల నుంచి వస్తున్న సంఘానికి సంబంధించిన స్థలాన్ని కొంత మంది గ్రామానికి సంబంధించిన ఆధీనంలో ఉంచుకున్నారన్నారు. దీనిపై ఇదివరకు పోలీసు కమిషనరేట్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసు అధికారులు, ఎమ్మార్వో గ్రీవెన్స్ సంఘానికి రెండు సెంట్ల స్థలాన్ని ఇవ్వమని ఆదేశించారని చెప్పారు. కానీ కొందరు గ్రామస్థులు నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మరోసారి సంఘం ప్రతినిధులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, అది గ్రామ కంఠంకు చెందినది స్థలమని, జీవీఎంసీ సర్వే నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. ఆ ఆదేశాల ప్రకారం సర్వే నిర్వహించి న్యాయం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు. దీనిపై జోన్-3 కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండగు తర్వాత సర్వే చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆడారి పరదేశి నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, కర్రి వీర్రాజు, యల్లపు నాగరాజు, మళ్ల వెంకటప్పారావు, కాళ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **గేమ్ ఛేంజర్** : మెలోడి, సంగం, శరత్, జగదాంబ, శారద, రమాదేవి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, కామేశ్వరి, కిన్నెర, గోకుల్, శ్రీరామ, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), నరసింహ, శ్రీనరసింహ, సుకన్య, సౌజన్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), రాములమ్మ, తాతా, గణేష్, సప్తగిరి (తగరపువలస), నటరాజ్-1,2 (పెందుర్తి)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 34, టమాటా 14, వంకాయలు (తెలుపు)28, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 56, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 46, బీరకాయలు 58, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 16, క్యాబేజి 18, క్యారెట్ 40 దొండకాయలు 50, బంగాళ దుంపలు 26, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)48, బరబాటి 50, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34 దోస కాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 340, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 54, పొటల్స్ 80, కీర దోస 36, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 46, చిలగడ దుంపలు 44, కంద 70, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 34, ఆగాకార దేశవాలి 100, ఆగాకర హైబ్రిడ్ 100, కూర పెండలం 44, బ్రకోలి 80 , నూల్‌కోల్ 34, పనసపొట్టు 200, కొండఉసిరి 55, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడి కాయ 34, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	102
లైవ్ ధర	122
విత్ స్కిన్	214
స్కిన్‌లెస్	224

తుఫాన్ హెచ్చరిక కేంద్రంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు


పోటీల్లో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : భారత వాతావరణ శాఖ ఏర్పడి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రంలో శుక్రవారం పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. నగరంలో చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల, ఏయూ ఉన్నత పాఠశాల, సత్యసాయి, గాయత్రి ఎంఎల్‌బీ ట్రస్టు పాఠశాలతో పాటు మరికొన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. చిత్రలేఖనం పోటీలకు 85 మంది, వ్యాసరచనలో 20 మంది పాల్గొన్నారు. శనివారం కూడా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు జరుగుతాయని అధికారులు నిర్వాహకులు తెలిపారు. రెండు పోటీలలో పాల్గొన్న పిల్లలకు తుఫాన్ హెచ్చరిక కేంద్రం డైరెక్టర్ భారతి సాబ్దే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రం అధికారులు ఎస్.జగన్నాథకుమార్, సుధావల్లి, వెంకన్నదొర, సుబ్రమణ్యశర్మ, శ్రీనివాసరావు, శ్రీనాథ్, మహేష్ పాల్గొన్నారు.

శోకసంద్రంలో రజని కుటుంబసభ్యులు

» తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన మహిళ మృతదేహం వద్ద రోదనలు » ఎమ్మెల్యే పరామర్శ


తల్లి మృతదేహం వద్ద రోదిస్తున్న కుమారుడు హర్షిత్

మద్దిలపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి తొక్కిసలాటలో మృతి చెందిన రజని మృతదేహం శుక్రవారం మద్దిలపాలెంలోని వారి గృహం వద్దకు తీసుకొచ్చారు. దైవదర్శనానికి వెళ్లి విగతజీవిగా వచ్చిన ఆమెను చూసి మద్దిలపాలెం శోకసంద్రమైంది. అమెరికాలో చదువుతున్న మృతురాలి కుమారుడు హర్షిత్‌రెడ్డి మధ్యాహ్నానికి ఇంటికి చేరుకుని తల్లి మృతదేహం వద్ద కుప్పకూలిపోయాడు. 'తిరుపతి వెళ్లొద్దని చెప్పినా వినకుండా ఎందుకు వెళ్లావమ్మా..!' అంటూ కన్నీరుమున్నీరవడం స్థానికులను కలిచివేసింది. స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ బాధిత కుటుంబసభ్యులు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలి మరో బంధువు అమెరికా నుంచి రావడం ఆలస్యం కావడంతో శనివారం రజని అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు చెప్పారు.

రెండున్నర గంటల తర్వాత తెలిసింది

తిరుమల వెంకటేశ్వరుడి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవడానికి మద్దిలపాలెం నుంచి 11 మంది బయలుదేరాం. నా భార్యకు ఇదే మొదటసారి తిరుపతి వెళ్లడం.


కుటుంబ సభ్యుల్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

మాతో పాటు బయలుదేరిన 9 మంది ఒక రైలులో, మేము మరో రైలులో తిరుపతి చేరుకున్నారు. ఈ నెల 8న తిరుపతిలో ట్రైన్ దిగిన వెంటనే రూమ్ తీసుకుని స్నానాలు చేసి ఉదయం 8 గంటలకు వైకుంఠ ద్వారదర్శన టోకెన్ల కోసం 11 మంది కలిసి కేంద్రంలోకి చేరుకున్నాం. రాత్రి 8 గంటల సమయంలో అనారోగ్యంతో ఉన్న ఓ మహిళను మా ముందు నుంచే తీసుకెళ్లారు. ఆమెను తీసుకెళ్లడంతో గేట్లు తీస్తున్నారని ఒక్కసారిగా అందరూ పరుగులు తీశారు. నేనూ ముందుకు వెళ్లాను, నా వెనుక ఉన్న రజని కనిపించలేదు. ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. అక్కడే ఎంతవెతికినా కనిపించలేదు. రెండున్నర గంటల తర్వాత రుయా ఆసుపత్రిలో నా భార్య ఉందని తెలిసి అక్కడకు వెళ్లాను. అప్పటికే రజని మృతి చెందింది. నేను తట్టుకోలేకపోయాను. మాతో పాటు వచ్చిన 9 మందిలో ఆదిలక్ష్మి అనే మహిళకు గాయాలయ్యాయి. మిగతా వారంతా బానే ఉన్నారు. జనం ఎక్కువగా ఉండడంతో టోకెన్ల కేంద్రంలో ఉన్నప్పుడే వెనక్కి వెళ్లిపోదామని ఆమెకు చెప్పాను. ఇంకెక్కడైనా వేంకటేశ్వర ఆలయానికి వెళ్దామని చెప్పినా వినకుండా మాకు జీవితాంతం దూరమైంది.

- గుడ్ల లక్ష్మణరెడ్డి మృతురాలి భర్త

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దు : ఏడీసీ సోమన్నారాయణ

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగించరాదని, జనవరి 1 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించినందున ప్రత్యామ్నాయ వస్తువులను అందరూ వినియోగించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ కోరారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో తన చాంబర్లో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్‌కుమార్‌తో కలిసి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ దిశగా సామాజిక మాధ్యమ ప్రభావితులు (సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్స్) సామాజిక బాధ్యతతో సోషల్ మీడియా ద్వారా ప్రజలు, వ్యాపారులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

బీచ్‌రోడ్డులో పర్యాటక ప్రదర్శన

రామ్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : బీచ్‌రోడ్డులో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విశాఖ ట్రావెల్ మార్టు-2025 పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను నిర్వాహక ప్రతినిధి శుక్రవారం ఎల్‌పి రాజావర్మ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శన ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ ప్రదర్శన 12వ తేదీ వరకు ప్రతీ రోజు సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 19 వినతులు

వెంకోజీపాలెం, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 19 వినతులు వచ్చినట్టు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు తదితర వాటిని ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చన్నారు. వినతులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.194/2024 in O.S.1667/2015
Between:
Sri Pitta Balaram — D.Hr/Plaintiff
And
Pureddy Kameswari — J.Dr/Defenant
NOTICE
To,JDR:
Smt. Pureddy Kameswari,
W/o. Pydi Reddy, aged 39 years,
R/at D.No. 46-3-37, Kummari Veedhi,
Dondaparthi, Visakhapatnam.
Please take notice the above E.P. filed by the D.Hr Under Order XXI Rules 64 to 66 of C.P.C. and the Hon'ble Court was pleased to order notice to the J.Dr under Order 21 Rule 64 of C.P.C through this publication. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on 11-02-2025 at 10:30 A.M in the above Courtto answer all material questions, failing which the matter will be heard and determined in your absence.
(By Order of the Hon'ble Court)
SURAMPUDI SRINIVASA RAO,
S. RAVI VARMA,
Advocates
Visakhapatnam. Cell: 9849362601

ANDHRA JYOTHI CLASSIFIEDS
SHOP FOR SALE
★ Shop for Sale 266 sft. (10x26) in gated community having 384 Flats, G/F, Happy Homes, Old ITI Jn., Rate 28 Lakhs. Cont.: 89856 72299
AJV_205212
For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

అన్న వితరణకు రూ.లక్ష విరాళం


ఈవో శోభారాణికి చెక్కు అందజేస్తున్న భక్తులు

జగదాంబ కూడలి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బురుజుపేట కనక మహాలక్ష్మి అమ్మవారి ఉచిత అన్న ప్రసాద వితరణ నిమిత్తం రూ.1,01,116 విరాళాన్ని సింహాచలం వాసి కోసిరెడ్డి కాశీవిశ్వనాథం కుటుంబం అందజేసింది. శుక్రవారం ఈవో కె.శోభారాణి చాంబరులో వారు కలసి చెక్కును అందజేశారు. దాతలకు అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించి, శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఫిషింగ్ హార్బర్‌లో ప్లాస్టిక్ నిషేధం

మహారాణిపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫిషింగ్ హార్బర్ మార్కెట్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని మత్స్యశాఖ సంయుక్త సంచాలకుడు పి. లక్ష్మణరావు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రంలో మత్స్య సంపద, తాబేళ్లు, ఇతర జీవులపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. జాలారిపేట బీచ్‌లో మత్స్యకారుల సహకారంతో కేన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించినట్లు తెలిపారు. ఇందుకోసం మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు సమకూర్చినట్లు తెలిపారు.

డాక్టర్ పింగళి లక్ష్మీకాంతంకు నివాళి

సీతంపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విశాఖ సాహితి ఆధ్వర్యంలో ఆంధ్రవిద్యాలయం తెలుగుశాఖ తొలి ఆచార్యులు డాక్టర్ పింగళి లక్ష్మీకాంతం జయంతి సభను శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి.వి. సూర్యారావు, వెలమల సిమ్మన్న, పింగళి మనవడు శ్రీధర్, డి.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు, రేపు రంగోలి సంబరాలు

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సూర్యాబాగ్ రిలయన్స్ సెంట్రో మాల్‌లో రెండు రోజులు రంగోలి సంబరాలు నిర్వహించనున్నారు. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 వరకు పోటీలు నిర్వహించనున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఔత్సాహికులు పాల్గొని ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుచుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణకు శ్రీవారి దర్శనం


ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం పూర్వ జన్మసుకృతమని ఎమ్మెల్యేవంశీకృష్ణ అన్నారు.

వైద్య ఖర్చులకు సాయం


బాధితురాలు లక్ష్మికి చెక్కు అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

కంచరపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 56వ వార్డు పరిధి కంచరపాలెం ప్రాంతానికి చెందిన పి.ఎం.లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన రూ.68,289 చెక్కును శుక్రవారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు బాధితురాలికి అందజేశారు. గణబాబు మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పోలమాంబ ఉత్సవాలకు శ్రీకారం


ముహూర్త పూజల్లో పాల్గొన్న భక్తులు

జగదాంబ కూడలి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కుమ్మరవీధి ప్రాంతంలో వెలసిన పోలమాంబ అమ్మవారి 67వ పరస (ఉత్సవాన్ని) పురస్కరించుకొని శుక్రవారం ఆలయం వద్ద రాటముహూర్తాన్ని ఘనంగా నిర్వహించారు. వందేళ్ల చరిత్ర గలిగిన అమ్మవారి పరసను ఈ నెల 20 నుంచి 22 వరకు ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద వినాయకుడి రాట ముహూర్తం పూజలను ఆలయ కమిటీ చేయించింది. స్థానికంగా పలు ప్రాంతాల నుంచి అమ్మవారి భక్తులు పాల్గొన్నారు. పోలమాంబ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభించింది.

గోవింద నామస్మరణతో మార్మోగిన శ్రీవారి ఆలయాలు


వజ్రకవచధారిగా బల్లిగిరి వేంకటేశ్వర స్వామి


అంబికాబాగ్ రామాలయంలోకి ఉత్తరద్వారం గుండా వరుసలో వెళ్తున్న భక్తులు


అక్కయ్యపాలెంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుతున్న అర్చకుడు, పక్కన కూటమి పార్టీల నాయకులు

మురళీనగర్/మాధవధార/అక్కయ్యపాలెం/అల్లిపురం/సీతమ్మధార/మహరాణిపేట/జగదాంబకూడలి/ జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల్లోని వైష్ణవాలయాలు శుక్రవారం గోవింద నామస్మరణతో మార్మోగాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆబాలగోపాలం శ్రీవారి ఆలయాలకు తండోపతండాలుగా వెళ్లారు. ఉదయం నుంచి భారీ క్యూల్లో నిలబడి ఉత్తర ద్వారం గుండా వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సుప్రసిద్ధ ఆలయమైన మురళీనగర్ శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రంలో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. నగరం నలుమూలల నుంచి ఇక్కడికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సాధారణ రోజుల్లోనే రద్దీగా ఉండే ఈ ఆలయం వైష్ణవ సంప్రదాయంలో అతి పవిత్రమైన ముక్కోటి ఏకాదశి కావడంతో భక్తులతో కిటకిట లాడింది. ప్రత్యేక దర్శన టిక్కెట్లను జారీ చేసారు.

స్వామి వారి తొలిపూజకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు, స్వామివారి దివ్య అలంకరణ తర్వాత సామాన్య భక్తులకు అవకాశం కల్పించారు. ఉత్తర ద్వారంలో శ్రీదేవి భూదేవి సమేతంగా ప్రత్యేక వేదికపై స్వామిని ఉంచారు. అక్కడ దర్శనాల తర్వాత స్వామి వారి గర్భగుడిలో దివ్య అలంకరణ రూపాన్ని భక్తులు దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటం, శ్రీ బాలకృష్ణుని అలంకార ఏర్పాట్లతో పాటు, సంక్రాంతి ప్రత్యేక వేదికల్ని మందిరం ఆవరణలో ఏర్పాటు చేశారు. కంచరపాలెం పోలీసు స్టేషను నుంచి సిబ్బంది భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించారు. మాధవధార ప్రాంత ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. మాధవధార కొండపైన సింహాచల ఉపదేవాలయమైన శ్రీ వేణుగోపాల మందిరంలో వేడుకలు శాస్త్రోక్తంగా జరిపారు. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారంలో కొలువైన స్వామివారిని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. కూటమి నాయకులు కొయిలాడ వెంకటేశ్వరరావు, బొడ్డేటి మోహన్, ఎస్.రఘునాధ్, పడాల పరమేశ్వరరావు తదితరులు ఉన్నారు. అల్లిపురం వెంకటేశ్వరమెట్ట బల్లిగిరి వెంకటేశ్వర స్వామి సన్నిధి భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని వజ్రకవచంతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం సుందరంగా వివిధ సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ మండపంలో నెలకొల్పారు. కార్పొరేటర్ బీశెట్టి వసంతలక్ష్మీ దర్శించుకున్నారు. ఆలయ ఈఓ రమాబాయి పర్యవేక్షణలో భక్తులు దర్శనానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. అంబికాబాగ్‌లోని సీతారామ చంద్ర స్వామి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. కంచరపాలెం పరిసర ప్రాంతాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతమ్మధార, సీతంపేట ప్రాంతాల్లోని రామాలయాల్లో అఖండ భజనలు నిర్వహించారు. నక్కవానిపాలెం రామాలయం భక్తులతో కిక్కిరిసింది. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆలయాన్ని సందర్శించారు.

బాధిత కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం, ఉద్యోగం


లావణ్య కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు


శాంతి పార్థివ దేహం వద్ద టీడీపీ నాయకుడు గండిబాబ్జి తదితరులు

అక్కయ్యపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తిరుపతి తొక్కిసలాటలో మృతి చెందిన లావణ్య స్వాతి పార్థివదేహానికి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శుక్రవారం పూల మాల వేసి నివాళులర్పించారు. లావణ్య కుటుంబ సభ్యులకు రూ.25 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కుటుంబానికి తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పి దహన సంస్కారం నిమిత్తం ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని అందించారు. సీతమ్మధార మండల తహసీల్దార్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్, ఉత్తర నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శాంతి మృతదేహానికి నివాళులు

కంచరపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన కంచరపాలెం వాసి కండిపిల్లి శాంతి మృతదేహం శుక్రవారం ఆమె స్వగ్రామానికి తరలించడంతో అక్కడికి వెళ్లిన టీడీపీ, బీజేపీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఇందిరానగర్ మెయిన్ రోడ్డులో శాంతి మృతదేహానికి ఉత్తర ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, టీడీపీ పార్లమెంట్ విశాఖ అధ్యక్షుడు గండిబాబ్జి హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు సూచన మేరకు పార్టీ నాయకులు, పెద్దలు శాంతి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు గొర్లె అప్పారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

'యాజమాన్యాల నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు'



ధర్నా శిబిరంలో మాట్లాడుతున్న ఎం.వి.ఎస్.శర్మ

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి కారణంగా పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ ఎల్ఐసీ బిల్డింగ్ ఆవరణలో ఇన్సూరెన్సు కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ వేతన సవరణ ఫలాన్ని పెన్షనర్లకు వర్తిస్తూ అప్డేషన్ ఆఫ్ పెన్షన్, పళ్ల జబ్బులు, వయోభారం వలన కలిగే జబ్బులు, వినికిడి సమస్యలకు వాడే ఇంప్లాంట్స్ లాంటి వాటినీ కవర్ చేస్తూ మెడిక్లైమ్ విస్తరణ, ఆస్పత్రికి వెళ్లకుండా వాడవలసిన మందులు, వైద్య ఖర్చుల కోసం క్యాష్ మెడికల్ బెనిఫిట్ వంటి సమస్యలు ఉన్నాయన్నారు. అనంతరం సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదప్రసాద్ దాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల నాయకులు ఎస్.కృష్ణమూర్తి, బి.బి.గణేష్, జి.వరప్రసాద్, ఐసీఈయూ నాయకులు స్మాలన్‌రాజు, సత్యబాబు, రవికుమార్, బీటీప్రసాద్, ఎ.ఎస్. శేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగుల సమస్యలపై దృష్టి నిలపాలి'


నిరసన నినాదాలు చేస్తున్న ఎస్టీయూ ప్రతినిధులు

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.పైడిరాజు అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్‌లోని నెల్లూరు మెస్‌లో విశాఖ జిల్లా ఎస్టీయూ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏల విడుదలలో ద్రోహం చేసిందన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకుని ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి పూర్తిమద్దతు ఇచ్చారని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిమానాన్ని పొందాలని కోరారు. జీఓ నం 117 రద్దు నిర్ణయంతో ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆదరణ కల్పించే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులుగా చుక్కల స్వామిని ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమంది పైడిరాజు, జగదీష్‌బాబు, సునీత, రామకృష్ణ, స్వామినాయుడు, జి.వరహాలు దొర, ఉపాధ్యాయుడు కె..రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

అక్కయ్యపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : డైమండ్‌పార్కు జంక్షన్‌లోని సాయిరాం పార్లర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పార్లర్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని పార్లర్ అధినేత తాళ్ళూరి సత్యనారాయణ కుమారుడు బాలచంద్ర ప్రారంభించారు. ఈ మేరకు సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో పాటు వినియోగదారులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి కంటి సంరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు కంటి సమస్యలు లేకుండా నగరంలోని విజన్ ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజన్ ఐ కేర్ ఆసుపత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ రామచంద్రారెడ్డి, ఏఆర్ గోవింద్, సీనియర్ ఆప్తమాలజిస్ట్ ఉదయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీకి ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థుల ఎంపిక


ఎంపికైనవారిని అభినందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం స్పోర్ట్సు జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ టోర్నీలో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ జట్టుకు ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థులు ఎన్.భాను సతీష్, దివ్యాన్షు ప్రకాష్ ఎంపికయ్యారు. ఈ నెల 16 నుంచి చెన్నైలోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాసులో జరిగే ఈ టోర్నీలో ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్న వీరిని ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు శుక్రవారం తన చాంబర్‌లో అభినందించారు. ఏఎంసి స్పోర్ట్సు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.సునీల్‌కుమార్, ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ఎంఎస్ఎన్. పాత్రుడు వారిని అభినందించారు.

అంధ మహిళలకు ఏసీఏ సాయం

జాతీయ అంధ మహిళల క్రికెట్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టుకు ఆంధ్ర క్రికెట్ సంఘం ఆర్థిక సహకారం అందించింది. జట్టు సభ్యులు శుక్రవారం ఏసీఏ కార్యదర్శి సానా సతీష్‌బాబును కలిశారు. కొచ్చిన్‌లో జరిగే ఈ టోర్నీలో పాల్గొనేందుకు విమాన చార్జీలను అందించారు. విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, సభ్యులు అజయ్‌కుమార్‌రెడ్డి, సురవరపు రామన్ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఏసీఏ ప్రతినిధి దంతు గౌర్ విష్ణుతేజ్, టీమిండియా క్రికెటర్ శ్రీకర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

అర్చరీ టోర్నీకి జిల్లా జట్టు

రాష్ట్ర స్థాయి జూనియర్ బాలురు, బాలికల విలువిద్య చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి విశాఖ జిల్లా జట్టును శుక్రవారం ప్రకటించారు. సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ రౌండ్ ఈవెంట్లలో ప్రతిభ చూపిన 11 మందిని ఎంపిక చేశామని అర్చరీ సంఘం ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు. ఈ నెల



23 నుంచి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొంటారని పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు వారిని అభినందించారు.

స్కూల్ గేమ్స్ క్రికెట్ టోర్నీ విజేత విశాఖ

స్కూల్ గేమ్సు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర క్రికెట్ టోర్నీలో విశాఖ జట్టు చాంపియన్‌గా నిలిచింది. శుక్రవారం గుంటూరు నాగార్జున వర్సిటీలో జరిగిన ఫైనల్స్‌లో విశాఖ 60 పరుగుల తేడాతో కడపపై విజయం సాధించింది. విశాఖ జట్టులో ఎ.దేవసిస్, కోవెట్, సిహెచ్.మోహిత్, వై.సాయి అద్భుతంగా రాణించి జాతీయ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. చాంపియన్ ట్రోఫీని సాధించిన ఆటగాళ్లను, కోచ్ సునంతను ఎస్‌జీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ప్రేమ్‌కుమార్, వి.దేముడు అభినందించారు.

మార్చి 8న విశాఖ నుంచి సాహసయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న భరద్వాజ్ దయాల

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన సాహసీకుడు భరద్వాజ్ దయాల మరోసారి ప్రపంచ యాత్రకు సిద్ధమయ్యారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విశాఖ నుంచి బయలుదేరుతున్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. '10 లక్షల మంది అద్భుత మహిళలు' అనే నినాదంతో తన యాత్రను ప్రారంభిస్తున్నానన్నారు. ప్రపంచంలోని ఏడు ఖండాలు, 195 దేశాల్లో పర్యటిస్తానన్నారు. ఈ పర్యటనలో పది లక్షల అద్భుతమైన మహిళల ఫోటోలను చిత్రీకరిస్తానని తెలిపారు. ప్రపంచంలో సగం జనాభాగా ఉన్న మహిళలు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఎన్నో ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారన్నారు. ఈ అంశాలను ఫోటోల ద్వారా ప్రపంచానికి తెలియజేస్తానన్నారు.

కిటకిటలాడిన ద్వారకా కాంప్లెక్సు

... 5వ పేజీ తరువాయి

శ్రీకాకుళం, విజయనగరం నాన్‌స్టాప్ సర్వీసుల కౌంటర్లు ఎక్కువ రద్దీగా ఉన్నాయి.

174 ప్రత్యేక సర్వీసులు

ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు శుక్రవారం 174 ప్రత్యేక సర్వీస్‌లు నడిపారు. దూర ప్రాంతాలైన హైదరాబాద్ 22, విజయవాడ 35, రాజమండ్రి 21, కాకినాడ 19, అమలాపురం 2, భీమవరానికి 2 ప్రత్యేక సర్వీసులు నడిపారు. అలాగే జోన్ పరిధిలోని పార్వతీపురం 10, రాజాం 5, పాలకొండ 5, శ్రీకాకుళం 20, ఇచ్ఛాపురం 10, టెక్కలి 8, పాతపట్నం 2, సోంపేట 7, మందస 2, నరసన్నపేట 4 చొప్పున ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేశారు. శని, ఆదివారాల్లో మరింత రద్దీ ఉండవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు బస్సులు సమకూర్చుకుంటున్నట్టు రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు. ప్రయాణికుల డిమాండ్ ఉంటే రాత్రి కూడా బస్సులు నడుపుతామని పేర్కొన్నారు.

రైళ్లకు పెరిగిన తాకిడి

... 5వ పేజీ తరువాయి

స్టేషన్‌కు చేరుకోవడంతో ఎనిమిదో నంబరు ప్లాట్‌ఫారం జాతర వాతావరణం కనిపించింది. రైలు ప్లాట్‌ఫారం పైకి చేరిన వెంటనే ప్రయాణికులు ఒకేసారి బోగీల్లో ఎక్కేందుకు యత్నించడంతో కొద్దిపాటి తొక్కిసలాట జరిగింది. దీంతో పిల్లాపాపలతో ఉన్నవారు ఇబ్బందిపడ్డారు.ఈ నేపథ్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రయాణికులు క్రమపద్ధతిలో కోచ్‌లోకి ప్రవేశించే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. రత్నాచల్‌తో పాటు సికింద్రాబాద్ వైపు వెళ్లే గోదావరి, విశాఖ, గరీబ్‌రథ్, నాందేడ్, కాచీగూడ, ఫలక్‌నుమా, కోణార్క్, ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లు, హౌరా వెళ్లే ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, మెయిల్, ఫలక్‌నుమా, కోరమండల్, యశ్వంత్‌పూర్ వంటి రెగ్యులర్ (ప్రతిరోజు) రైళ్లు, చెన్నై వెళ్లే మెయిల్, బొకారో, బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, హౌరా-యశ్వంతపూర్ వంటివి కిటకిటలాడాయి.

కిక్కిరిసిన బొకారో ఎక్స్‌ప్రెస్

సంక్రాంతి ప్రయాణికులతోపాటు శబరిమలై భక్తుల తాకిడి కూడా తోడవడంతో బొకారో ఎక్స్‌ప్రెస్ (13351) అత్యంత రద్దీగా కనిపించింది. ఈ రైల్లో రిజర్వేషన్ కోచ్‌లు సాధారణ బోగీలను తలపించాయి. ఏసీ కోచ్‌లలోనూ దాదాపు అదే పరిస్థితి ఏర్పడింది. నిరీక్షణ జాబితా టికెట్లు పొంది ప్రయాణ సమయానికి బెర్తు ఖరారు కాని వారు జరిమానా చెల్లించేందుకు సిద్ధం కావడంతో ఏసీ కోచ్‌లలోనూ పరిమితికి మించి ప్రయాణించారు.

కైలాసగిరిపై బ్యాటరీ కార్ల దోపిడీ

... 5వ పేజీ తరువాయి

సంస్థకే వస్తుంది. లేదంటే వేలం వేసి ఇచ్చినట్టయితే పోటీ వల్ల ఎక్కువ ఆదాయం వస్తుంది.

వేలం వేయాలని డిమాండ్

కైలాసగిరిపై బ్యాటరీ కార్ల వల్ల వీఎంఆర్‌డీఏ ఆదాయం కోల్పోతున్నదని, వాటికి వేలం వేయాలని వీఎంఆర్‌డీఏ అధికారులను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కోరారు. ప్రస్తుతం అనుమతి పొందిన వారిలో ఒకరు బ్యాటరీ కారు నడపడం లేదని ఆరోపించారు.

షోకాజ్ నోటీసుల జారీ

- విశ్వనాథన్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

బ్యాటరీ కార్లు నడపడానికి అనుమతి తీసుకున్న వారికి ప్రస్తుతం షోకాజ్ నోటీసు జారీ చేశాము. వారి నుంచి వివరణ తీసుకుంటాము. ఆదాయ వివరాలు పూర్తిగా తెలుసుకొని తదుపరి చర్యలు తీసుకుంటాము.

ఇంటర్‌లో సంస్కరణలు మంచివే, కానీ...

... 5వ పేజీ తరువాయి

విద్యా శాఖ ఆదేశాలకు లోబడే జరుగుతుంది. అయితే జాతీయ స్థాయిలో కేంద్రం అమలుచేస్తున్న నూతన విద్యా విధానం అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధానం ఏపీలో వచ్చే ఏడాది నుంచి ప్రవేశపెట్టేందుకు సంస్కరణలు అమలుచేస్తున్నారు. కొత్త విధానం వల్ల ప్రశ్నపత్రంలో సంక్షిప్త ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. నూతన విధానం వల్ల పిల్లలపై భారం తగ్గుతుందని నారాయణ విద్యా సంస్థల ఏజీఎం రామలింగేశ్వరరావు అన్నారు.

రెండేళ్లకు ఓసారి పరీక్షల వల్ల ఇబ్బందే..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పిల్లలకు రెండేళ్లకొకసారి పరీక్షల వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయనే వాదనను ప్రభుత్వ లెక్చరర్లు వినిపిస్తున్నారు. ఏటా పరీక్షలంటేనే కొందరు పిల్లలు చదవడం లేదని, పది రోజుల ముందు పుస్తకాలు తీస్తుంటారని గుర్తుచేశారు. అటువంటిది రెండో ఏడాది చివరిలో పరీక్షలు రాయడానికి ఇబ్బంది పడతారంటున్నారు. పిల్లలపై ఒత్తిడి తగ్గించడం మంచిదేకానీ ముందుగా వారిలో కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా పాఠశాల విద్యాశాఖలో సంస్కరణలు అమలుచేసి, తరువాత ఇంటర్‌లో సంస్కరణలు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు.

మూడు సబ్జెక్టులకు ముప్పు?

ఇంటర్‌లో సంస్కరణల వల్ల లాంగ్వేజ్‌స్‌కు కొంత ఇబ్బంది వస్తోందని భాషా అధ్యాపకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఫస్ట్ లాంగ్వేజ్‌గా ఇంగ్లీషు యథావిధిగా ఉంటుంది. రెండో లాంగ్వేజ్‌గా ఏపీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తెలుగు, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంవత్సరాల్లో సంస్కృతం, అక్కడక్కడా హిందీ తీసుకుంటున్నారు. వచ్చే ఏడాది నుంచి అమలుచేయనున్న సంస్కరణల మేరకు సెకండ్ లాంగ్వేజ్ కింద తెలుగు/సంస్కృతం/హిందీలే కాకుండా ఫిజికల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ సైన్స్...ఇలా మరికొన్ని సబ్జెక్టులను ఆప్షన్‌గా తీసుకోవచ్చు. అదే జరిగితే కళాశాలల్లో తెలుగు/సంస్కృతం/హిందీ చదివే పిల్లల సంఖ్య తగ్గిపోతుందని తద్వారా తమ పోస్టులకు ముప్పు ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.

సంస్కరణలు మంచివే

ప్రస్తుతం ఇంటర్‌లో ప్రథమ ఏడాదిలో ఐదు పేపర్లు, రెండో సంవత్సరంలో ఐదు పేపర్లు ఉన్నాయి. ప్రతి సబ్జెక్టుకు 100 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నాం. సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ద్వితీయ ఏడాదిలో 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉన్నాయి. నూతన విధానం వల్ల ప్రథమ ఏడాది పరీక్షలు ఉండవు. ద్వితీయ ఏడాది ఐదు సబ్జెక్టులకు సంబంధించి 500 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి సబ్జెక్టులో 80 మార్కులకు థియరీ, 20 మార్కులకు ఇంటర్నల్ అసెస్‌మెంట్ ఉంటుంది. ఈ విధానం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది.

- మురళీధర్, ఆర్ఐవో, విశాఖపట్నం

నామాల స్వామికి ముక్కోటి ప్రణామాలు

» ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం వైష్ణవాలయాలకు క్యూ కట్టిన భక్తులు » ప్రత్యేక అలంకరణలో శ్రీవారు


పెదవాల్తేరు : యోగ నారాయణ అలంకారంలో వేంకటేశ్వర స్వామి


వెంకోజీపాలెం : పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


అరిలోవ : శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరుడు


ఎంవీపీ కాలనీ : పుష్ప మాలాంకృతుడై దర్శనమిస్తున్న నామాల స్వామి

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉత్తరద్వార దర్శనం కోసం వైష్ణవాలయాల్లో గురువారం భక్తులు పోటెత్తారు. గోవింద నామ స్మరణంతో ఆలయాలు కిటకిటలాడాయి. శ్రీమహా విష్ణువుకు ప్రీతిపాత్రమైనది, మూడు కోట్ల దేవతలు భూమిపై సంచరించే ఏకైక పర్వదినం ముక్కోటి ఏకాదశి కావడంతో ప్రత్యేక పూజలకు నిర్వాహకులు వినూత్న ఏర్పాట్లు చేపటారు.ఎంఎంటీసీ కాలనీలోని శ్రీజగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం (కడప పుష్పగిరి)శ్రీ త్రిమూర్తిక ఆలయంలో ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు తెల్లవారు జాము నుంచి బారులు తీరారు. అధిక శాతం భక్తులు రావడంతో క్యూ రోడ్డుపైకి చేరిం ది. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆలయ కార్యదర్శి డాక్టర్ ఎం.సావిత్రి, కోశాధికారి కె.సుబ్బరాయుడు, సుమన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. తెల్లవారు జాము 4 గంటల నుంచి స్వామివారి ఉత్తర ద్వార దర్శనంతో పాటు శ్రీవారి దివ్యదర్శన భాగ్యాన్ని ఎటువంటి ఆటంకం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో భక్తులకు కల్పించారు. నగరంలో 365 రోజులు ఉత్తర దిశగా దర్శనమిచ్చే ఈ ఆలయంలో స్వామిని ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వైభవంగా అలంకరించారు. శీఘ్రదర్శనం, సర్వదర్శనమని రెండు విభాలుగా విడదీసి భక్తులకు దర్శనం సులువుగా దర్శనాలు ఏర్పాటు చేశారు. ప్రధానార్చకులు వెంకటరమణాచార్యులు, గోపాలకృష్ణ, వంశీకృష్ణ, ఇతర పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ బి.సన్యాసిరావు, శివరాం తదితరులు పాల్గొన్నారు. హెచ్‌బీ కాలనీలోని శివాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిపూజలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కొత్త వెంకోజీపాలెంలోని శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక దర్శనాలు కల్పించారు. గ్రామ సేవా సంఘం ఆధ్వర్యం లోఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగు జాగ్రత్తలను తీసుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు కిషోర్‌శర్మ ప్రత్యేక అభిషేకాలు జరిపారు.

అరిలోవ...

అరిలోవ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పరిసర ప్రాంతాల్లోని వైష్ణవ ఆలయాలకు భక్తులు క్యూ కట్టారు. వేకువ జాము నుంచి ఆలయాల్లో సందడి కనిపించింది. చినగదిలి లోని శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేంకటనరసింహచారి ధర్మచారి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ సిబ్బంది కల్పించారు. అలాగే అరిలోవ ఎస్టీ కాలనీలో వెలిసిన వేంకటేశ్వర ఆలయం, పాత డెయిరీ ఫారానికి సమీపంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు బారులు తీరారు. దీంతో ఆయా ఆలయాల వద్ద సందడి నెలకొంది.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక ఆరో సెక్టరులోని వేంకటేశ్వర స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు కిక్కిరిశారు. తెల్లవారు జాము నుంచే భక్తులు క్యూ కట్టారు. భక్తులు సమర్పించిన వెండితో పద్మావతి అమ్మవారికి వెండి పాదాలు, చీర, శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు సర్వాంగ కవచాలతో అలంకరించారు. వివిధ రకాల పుష్పాల భారీ దండలతో స్వామివారికి విశేష అలంకరించారు. ఆలయ అర్చకులు లక్ష్మణస్వామి, శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ప్రసాదరావు, కమిటీ కార్యవర్గ సభ్యులు గౌరీ శంకర్, లక్ష్మీనారాయణ, జగన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరులో..

పెదవాల్తేరు :పెదవాల్తేరులోని వేంకటేశ్వర స్వామి దేవాలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్తర ద్వార దర్శనానికి వచ్చారు. సాయంత్రం స్వామి వారిని లాసన్స్ బే కాలనీ, ఉషోదయ జంక్షన్, రామలక్ష్మి ఆపార్ట్‌మెంట్, పెదవాల్తేరు ప్రాంతాల్లో ఊరేగించారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ తదితరులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఆదినారాయణ, ఏఈవోలు అల్లు జగన్నాథం, కె.గాయత్రి, ప్రధాన అర్చకులు సూర్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు ఆధిక సంఖ్యలో బక్తులు పాల్గొన్నారు.


కల్యాణమండపం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

కల్యాణ మండపం ప్రారంభం

మద్దిలపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) :శివాజీపాలెం చిన్నపోలమాంబ ఆలయం వద్ద శ్రీకృష్ణ సేవాసంఘం నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రజలు తమ శుభ కార్యాలు నిర్వహించుకోవడానికి సంఘం కల్యాణ మండపాన్ని నిర్మించుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బొట్టా వెంకటరమణ, దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, కోడిబోయిన ఆనంద్, శ్రీకృష్ణ సేవా సంఘం కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

11 నుంచి సంక్రాంతి సంబరాలు


పూజలు నిర్వహిస్తున్న జీవీఎల్ నరసింహారావు, పాల్గొన్న ముద్దు కృష్ణ ప్రసాద్, రామకోటయ్య తదితరులు

మద్దిలపాలెం, జనవరి10(ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు మహా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్టు మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు తెలిపారు. ఏయూ మైదానంలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగర ప్రజలకు పల్లె వాతావరణం ఉట్టి పడేలా ఈ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 11న ముగ్గుల పోటీలు, 12న కోలాటం పోటీలు, 13న భోగి మంటలు, భోగిపండ్ల వేడుక, 14న పతంగుల పండుగ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్బీఐ, ఆర్థిక శాఖాదికారులు పాల్గొని ఆర్థిక నేరాలపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తారన్నారు. సంబరాల్లో పాల్గొనే కవులు, కళాకారులకు ఘన సత్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త ముద్దు కృష్ణప్రసాద్, రామకోటయ్య, లక్ష్మీనారాయణ, వీరుమామపాల్గొన్నారు.

శభాష్.. అమేయ

» 'నేషనల్ యూత్ ఐకాన్' అవార్డుకు ఎంపిక
» శాస్త్రీయ నృత్యంలో రాణిస్తున్న బాలిక
» 2021లో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్



రోలుగుంట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నిండుగొండ గ్రామానికి చెందిన శాస్త్రీయ నృత్య కళాకారిణి లగుడు అమేయ 'నేషనల్ యూత్ ఐకాన్' అవార్డుకు ఎంపికయ్యింది. ఈ నెల 12వ తేదీన న్యూఢిల్లీలో జరగనున్న కార్యక్రమంలో అవార్డును స్వీకరించనున్నది. ప్రస్తుతం విశాఖలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న లగుడు అమేయ.. నాలుగేళ్ల వయసులోనే కాలిక గజ్జె కట్టి నాట్యంలో అరగేంట్రం చేసింది. ఆరేళ్ల వయసులో రెండున్నర గంటపాటు ఏకధాటిగా నృత్య ప్రదర్శన చేసి అబ్బురపరిచింది. అనంతరం దేశవిదేశాల్లో వందలాది ప్రదర్శనలు ఇచ్చింది. 2021లో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు ఎంపికైంది. తాజాగా 'నేషనల్ యూత్ ఐకాన్' అవార్డు వరించింది. దేశవ్యాప్తంగా వ్యాపారం, సామాజిక సేవ, క్రీడలు, విద్య, ఆరోగ్యం, మానవ హక్కులు, శాంతి, యువత సాధికారత, వినోదం, దాతృత్వం, కళలు వంటి విభిన్న రంగాల్లో విశేష ప్రతిభ చూపుతున్న30 మంది యువతీ యువకులను ఈ అవార్డుకు ఎంపికచేయగా, వీరిలో అమేయ ఒకరు కావడం విశేషం.

బీసీలకు ప్రాధాన్యం కల్పించాలి

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఏయూలో ఉన్నత పదవుల్లో నియామకాల్లో ప్రతిభావంతులైన బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు కోరారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో బీసీ నేతలు ఏయూ వీసీ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ధనుంజయరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశన శంకరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు చెందిన బీసీల సమర్థత, నైపుణ్యాలనుసద్వినియోగం చేసుకుంటూ వారికి సముచిత స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ విశ్వనాథ్, పూర్ణ చంద్రరావు, క్రాంతి కుమార్, గొర్లె శ్రీనివాసులు నాయుడు, డాక్టర్ హెచ్.లక్ష్మణరావు, సూరిబాబు, పట్నాయక్, వివిధ బీసీ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

మౌనికకు ఎమ్మెల్యే అభినందనలు


క్రికెటర్ మౌనికను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ఎంవీపీ కాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : క్రికెట్‌లో ప్రతిభ చూపిస్తున్న గంట మౌనికను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఎంవీపీ కాలనీలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం అభినందించారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఎస్ జీఎఫ్ అండర్-19 బాలికల విభాగంలో విశాఖపట్నం, కృష్ణా జిల్లా మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విశాఖ జట్టు విజయం సాధించింది. అనంతరం జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైన విశాఖకు చెందిన నలుగురు బాలికల్లో మౌనిక ఒకరు. మౌనిక 13వ వార్డు పరిధిలోని రామకృష్ణాపురం నివాసి. తోటగరువులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. మరిని విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు.కార్యక్రమంలో టీడీపీ 12 వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, నేతలు ఒమ్మి పోలరావు, బాలిక తండ్రి గంట శ్రీను, కోచ్ కోరాడ శంకర్ పాల్గొన్నారు

అలరించిన సంక్రాంతి వేడుకలు


సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోసంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ గ్రేటర్ విశాఖ 15వ వార్డులోని పాత వెంకోజీపాలెం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య పాల్గొని ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి, ఉపాధ్యాయులు,స్కూల్ కమిటీ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరిపారు. రంగవల్లులు, భోగిమంటలు, గొబ్బెమ్మలు, గాలిపటాలుఎగురవేయడం, వివిధ పాటలు, నృత్యాలతో విద్యార్థులు ఆనందోత్సాహాలతో గడిపారు. రంగురంగుల ముగ్గులను వేసి, వాటిపై బొబ్బెమ్మలను ఉంచి వాటి చుట్టూ పాటలు పాడుతూ తిరుగుతూసందడి చేశారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, ఎం.వెంకటప్పారావు, ఎస్.సుధాకర్, పాఠశాల సిబ్బంది బి.రమాదేవి, టి.శ్రీలక్ష్మి, ఎం.అరుణ, జి.రాము, టి.జగన్నాథం, ఆర్.రాధాలక్ష్మి పాల్గొన్నారు.

అలాగే హెచ్‌బీకాలనీలోని శ్రీశారదా విద్యానిలయం, ఇసుకతోట శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య ప్రిన్సిపాల్ ఎస్.రమణి, ఇతర సిబ్బంది, శారదా విద్యానిలయం కరస్పాండెంట్ శ్రీనివాస్, త్రినాథ్‌పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ : స్థానిక ఎస్సెస్వీ గురుకులంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేశారు. హరిదాసు, రైతు, పురోహితుడు, వేంకటేశ్వరస్వామి, పద్మావతి అవతారాల్లో అలరించారు. బొమ్మల కొలువు, విష్ణుసహస్ర నామాలాపన, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. బాల బాలికలు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


భోగి మంటల వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయుల సందడి

నుయ్యి స్థలాన్ని ఇప్పించండి

» ఎమ్మెల్యే, జడ్సీలకు శ్రీసీతారామా సేవా సంఘం ప్రతినిధుల వినతి


ఎమ్మెల్యే రామకృష్ణబాబుకు సమస్య వివరిస్తున్న సంఘం నేతలు

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ పరిధిలోని 15వ వార్డు పాత వెంకోజీపాలెంలోని శ్రీసీతారామ సేవా సంఘానికి సంబంధించిన పెద్ద నుయ్యి, దానికి ఆనుకొని ఉన్న రెండు సెంట్ల స్థలాన్ని సంఘానికి ఇప్పించాలని సంఘం పెద్దలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జోన్-3 జోనల్ కమిషనర్ శివప్రసాద్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. తాతముత్తాతల నుంచి వస్తున్న సంఘానికి సంబంధించిన స్థలాన్ని కొంత మంది గ్రామానికి సంబంధించిన ఆధీనంలో ఉంచుకున్నారన్నారు. దీనిపై ఇదివరకు పోలీసు కమిషనరేట్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసు అధికారులు, ఎమ్మార్వో గ్రీవెన్స్ సంఘానికి రెండు సెంట్ల స్థలాన్ని ఇవ్వమని ఆదేశించారని చెప్పారు. కానీ కొందరు గ్రామస్థులు నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మరోసారి సంఘం ప్రతినిధులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, అది గ్రామ కంఠంకు చెందినది స్థలమని, జీవీఎంసీ సర్వే నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. ఆ ఆదేశాల ప్రకారం సర్వే నిర్వహించి న్యాయం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు. దీనిపై జోన్-3 కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండగు తర్వాత సర్వే చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆడారి పరదేశి నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, కర్రి వీర్రాజు, యల్లపు నాగరాజు, మళ్ల వెంకటప్పారావు, కాళ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **గేమ్ ఛేంజర్ :** మెలోడి, సంగం, శరత్, జగదాంబ, శారద, రమాదేవి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, కామేశ్వరి, కిన్నెర, గోకుల్, శ్రీరామ, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), నరసింహ, శ్రీనరసింహ, సుకన్య, సౌజన్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), రాములమ్మ, తాతా, గణేష్, సప్తగిరి (తగరపువలస), నటరాజ్-1,2 (పెందుర్తి)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 34, టమాటా 14, వంకాయలు (తెలుపు)28, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 56, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 46, బీరకాయలు 58, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 16, క్యాబేజి 18, క్యారెట్ 40 దొండకాయలు 50, బంగాళ దుంపలు 26, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)48, బరబాటి 50, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34 దోస కాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 340, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 54, పొటల్స్ 80, కీర దోస 36, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 46, చిలగడ దుంపలు 44, కంద 70, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 34, ఆగాకార దేశవాలి 100, ఆగాకర హైబ్రిడ్ 100, కూర పెండలం 44, బ్రకోలి 80 , నూల్‌కోల్ 34, పనసపొట్టు 200, కొండఉసిరి 55, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడి కాయ 34, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	102
లైవ్ ధర	122
విత్ స్కిన్	214
స్కిన్‌లెస్	224

తుఫాన్ హెచ్చరిక కేంద్రంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు


పోటీల్లో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : భారత వాతావరణ శాఖ ఏర్పడి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రంలో శుక్రవారం పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. నగరంలో చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల, ఏయూ ఉన్నత పాఠశాల, సత్యసాయి, గాయత్రి ఎంఎల్‌బీ ట్రస్టు పాఠశాలతో పాటు మరికొన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. చిత్రలేఖనం పోటీలకు 85 మంది, వ్యాసరచనలో 20 మంది పాల్గొన్నారు. శనివారం కూడా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు జరుగుతాయని అధికారులు నిర్వాహకులు తెలిపారు. రెండు పోటీలలో పాల్గొన్న పిల్లలకు తుఫాన్ హెచ్చరిక కేంద్రం డైరెక్టర్ భారతి సాబ్డే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రం అధికారులు ఎస్.జగన్నాథకుమార్, సుధావల్లి, వెంకన్నదొర, సుబ్రమణ్యశర్మ, శ్రీనివాసరావు, శ్రీనాథ్, మహేష్ పాల్గొన్నారు.

శోకసంద్రంలో రజని కుటుంబసభ్యులు

» తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన మహిళ మృతదేహం వద్ద రోదనలు » ఎమ్మెల్యే పరామర్శ

మద్దిలపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి తొక్కిసలాటలో మృతి చెందిన రజని మృతదేహం శుక్రవారం మద్దిలపాలెంలోని వారి గృహం వద్దకు తీసుకొచ్చారు. దైవదర్శనానికి వెళ్లి విగతజీవిగా వచ్చిన ఆమెను చూసి మద్దిలపాలెం శోకసంద్రమైంది. అమెరికాలో చదువుతున్న మృతురాలి కుమారుడు హర్షిత్‌రెడ్డి మధ్యాహ్నానికి ఇంటికి చేరుకుని తల్లి మృతదేహం వద్ద కుప్పకూలిపోయాడు. 'తిరుపతి వెళ్లొద్దని చెప్పినా వినకుండా ఎందుకు వెళ్లావమ్మా..!' అంటూ కన్నీరుమున్నీరవడం స్థానికులను కలిచివేసింది. స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ బాధిత కుటుంబసభ్యులు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలి మరో బంధువు అమెరికా నుంచి రావడం ఆలస్యం కావడంతో శనివారం రజని అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు చెప్పారు.


తల్లి మృతదేహం వద్ద రోదిస్తున్న కుమారుడు హర్షిత్

రెండున్నర గంటల తర్వాత తెలిసింది

తిరుమల వెంకటేశ్వరుడి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవడానికి మద్దిలపాలెం నుంచి 11 మంది బయలుదేరాం. నా భార్యకు ఇదే మొదటసారి తిరుపతి వెళ్లడం. మాతో పాటు బయలుదేరిన 9 మంది ఒక రైలులో, మేము మరో రైలులో తిరుపతి చేరుకున్నారు. ఈ నెల 8న తిరుపతిలో ట్రైన్ దిగిన వెంటనే రూమ్ తీసుకుని స్నానాలు చేసి ఉదయం 8 గంటలకు వైకుంఠ ద్వారదర్శన టోకెన్ల కోసం 11 మంది కలిసి కేంద్రంలోకి చేరుకున్నాం. రాత్రి 8 గంటల సమయంలో అనారోగ్యంతో ఉన్న ఓ మహిళను మా ముందు నుంచే తీసుకెళ్లారు. ఆమెను తీసుకెళ్లడంతో గేట్లు తీస్తున్నారని ఒక్కసారిగా అందరూ పరుగులు తీశారు. నేనూ ముందుకు వెళ్లాను, నా వెనుక ఉన్న రజని కనిపించలేదు. ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. అక్కడే ఎంతవెతికినా కనిపించలేదు. రెండున్నర గంటల తర్వాత రుయా ఆసుపత్రిలో నా భార్య ఉందని తెలిసి అక్కడకు వెళ్లాను. అప్పటికే రజని మృతి చెందింది. నేను తట్టుకోలేకపోయాను. మాతో పాటు వచ్చిన 9 మందిలో ఆదిలక్ష్మి అనే మహిళకు గాయాలయ్యాయి. మిగతా వారంతా బానే ఉన్నారు. జనం ఎక్కువగా ఉండడంతో టోకెన్ల కేంద్రంలో ఉన్నప్పుడే వెనక్కి వెళ్లిపోదామని ఆమెకు చెప్పాను. ఇంకెక్కడైనా వేంకటేశ్వర ఆలయానికి వెళ్దామని చెప్పినా వినకుండా మాకు జీవితాంతం దూరమైంది.

- గుడ్ల లక్ష్మణరెడ్డి మృతురాలి భర్త


కుటుంబ సభ్యుల్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దు : ఏడీసీ సోమన్నారాయణ

వెంకోజీపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగించరాదని, జనవరి 1 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించినందున ప్రత్యామ్నాయ వస్తువులను అందరూ వినియోగించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ కోరారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో తన చాంబర్లో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్‌కుమార్‌తో కలిసి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సెర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ దిశగా సామాజిక మాధ్యమ ప్రభావితులు (సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సెర్స్) సామాజిక బాధ్యతతో సోషల్ మీడియా ద్వారా ప్రజలు, వ్యాపారులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

బీచ్‌రోడ్డులో పర్యాటక ప్రదర్శన

రామ్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : బీచ్‌రోడ్డులో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విశాఖ ట్రావెల్ మార్టు-2025 పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను నిర్వాహక ప్రతినిధి శుక్రవారం ఎల్‌పి రాజావర్మ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శన ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ ప్రదర్శన 12వ తేదీ వరకు ప్రతీ రోజు సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 19 వినతులు

వెంకోజీపాలెం, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 19 వినతులు వచ్చినట్టు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు తదితర వాటిని ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చన్నారు. వినతులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.194/2024 in O.S.1667/2015

Between:
Sri **Pitta Balaram** D.Hr/Plaintiff
And
Pureddy Kameswari J.Dr/Defenant

NOTICE

To,JDR:
Smt. Pureddy Kameswari,
W/o. Pydi Reddy, aged 39 years,
R/at D.No. 46-3-37, Kummari Veedhi,
Dondaparthi, Visakhapatnam.

Please take notice the above E.P. filed by the D.Hr Under Order XXI Rules 64 to 66 of C.P.C. and the Hon'ble Court was pleased to order notice to the J.Dr under Order 21 Rule 64 of C.P.C through this publication. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on 11-02-2025 at 10:30 A.M in the above Courtto answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

SURAMPUDI SRINIVASA RAO,
S. RAVI VARMA,
Advocates
Visakhapatnam. Cell: 9849362601

ANDHRA JYOTHI CLASSIFIEDS

SHOP FOR SALE

★ **Shop for Sale** 266 sft. (10x26) in gated community having 384 Flats, G/F, Happy Homes, Old ITI Jn., Rate 28 Lakhs. Cont.: 89856 72299
AJV_205212

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

అన్న వితరణకు రూ.లక్ష విరాళం


ఈవో శోభారాణికి చెక్కు అందజేస్తున్న భక్తులు

జగదాంబ కూడలి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బురుజుపేట కనక మహాలక్ష్మి అమ్మవారి ఉచిత అన్న ప్రసాద వితరణ నిమిత్తం రూ.1,01,116 విరాళాన్ని సింహాచలం వాసి కోసిరెడ్డి కాశీవిశ్వనాథం కుటుంబం అందజేసింది. శుక్రవారం ఈవో కె.శోభారాణి చాంబరులో వారు కలసి చెక్కును అందజేశారు. దాతలకు అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించి, శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఫిషింగ్ హార్బర్‌లో ప్లాస్టిక్ నిషేధం

మహారాణిపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఫిషింగ్ హార్బర్ మార్కెట్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని మత్స్యశాఖ సంయుక్త సంచాలకుడు పి.లక్ష్మణరావు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రంలో మత్స్య సంపద, తాబేళ్లు, ఇతర జీవులపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. జాలారిపేట బీచ్‌లో మత్స్యకారుల సహకారంతో కేన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించినట్లు తెలిపారు. ఇందుకోసం మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు సమకూర్చినట్లు తెలిపారు.

డాక్టర్ పింగళి లక్ష్మీకాంతంకు నివాళి

సీతంపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విశాఖ సాహితి ఆధ్వర్యంలో ఆంధ్రవిద్యాలయం తెలుగుశాఖ తొలి ఆచార్యులు డాక్టర్ పింగళి లక్ష్మీకాంతం జయంతి సభను శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి.వి. సూర్యారావు, వెలమల సిమ్మన్న, పింగళి మనవడు శ్రీధర్, డి.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు, రేపు రంగోలి సంబరాలు

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సూర్యాబాగ్ రిలయన్స్ సెంట్రో మాల్‌లో రెండు రోజులు రంగోలి సంబరాలు నిర్వహించనున్నారు. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 వరకు పోటీలు నిర్వహించనున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఔత్సాహికులు పాల్గొని ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుచుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణకు శ్రీవారి దర్శనం


ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం పూర్వ జన్మసుకృతమని ఎమ్మెల్యేవంశీకృష్ణ అన్నారు.

వైద్య ఖర్చులకు సాయం


బాధితురాలు లక్ష్మికి చెక్కు అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

కంచరపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 56వ వార్డు పరిధి కంచరపాలెం ప్రాంతానికి చెందిన పి.ఎం.లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన రూ.68,289 చెక్కును శుక్రవారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు బాధితురాలికి అందజేశారు. గణబాబు మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పోలమాంబ ఉత్సవాలకు శ్రీకారం


ముహూర్త పూజల్లో పాల్గొన్న భక్తులు

జగదాంబ కూడలి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కుమ్మరవీధి ప్రాంతంలో వెలసిన పోలమాంబ అమ్మవారి 67వ పరస (ఉత్సవాన్ని) పురస్కరించుకొని శుక్రవారం ఆలయం వద్ద రాటముహూర్తాన్ని ఘనంగా నిర్వహించారు. వందేళ్ల చరిత్ర గలిగిన అమ్మవారి పరసను ఈ నెల 20 నుంచి 22 వరకు ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద వినాయకుడి రాట ముహూర్తం పూజలను ఆలయ కమిటీ చేయించింది. స్థానికంగా పలు ప్రాంతాల నుంచి అమ్మవారి భక్తులు పాల్గొన్నారు. పోలమాంబ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభించింది.

గోవింద నామస్మరణతో మార్మోగిన శ్రీవారి ఆలయాలు


వజ్రకవచధారిగా బల్లిగిరి వేంకటేశ్వర స్వామి


అంబికాబాగ్ రామాలయంలోకి ఉత్తరద్వారం గుండా వరుసలో వెళ్తున్న భక్తులు


అక్కయ్యపాలెంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుతున్న అర్చకుడు, పక్కన కూటమి పార్టీల నాయకులు

మురళీనగర్/మాధవధార/అక్కయ్యపాలెం/అల్లిపురం/సీతమ్మధార/మహారాణిపేట/జగదాంబకూడలి/ జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల్లోని వైష్ణవాలయాలు శుక్రవారం గోవింద నామస్మరణతో మార్మోగాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆబాలగోపాలం శ్రీవారి ఆలయాలకు తండోపతండాలుగా వెళ్లారు. ఉదయం నుంచి భారీ క్యూల్లో నిలబడి ఉత్తర ద్వారం గుండా వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సుప్రసిద్ధ ఆలయమైన మురళీనగర్ శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రంలో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. నగరం నలుమూలల నుంచి ఇక్కడికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సాధారణ రోజుల్లోనే రద్దీగా ఉండే ఈ ఆలయం వైష్ణవ సంప్రదాయంలో అతి పవిత్రమైన ముక్కోటి ఏకాదశి కావడంతో భక్తులతో కిటకిట లాడింది. ప్రత్యేక దర్శన టిక్కెట్లను జారీ చేసారు.

స్వామి వారి తొలిపూజకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు, స్వామివారి దివ్య అలంకరణ తర్వాత సామాన్య భక్తులకు అవకాశం కల్పించారు. ఉత్తర ద్వారంలో శ్రీదేవి భూదేవి సమేతంగా ప్రత్యేక వేదికపై స్వామిని ఉంచారు. అక్కడ దర్శనాల తర్వాత స్వామి వారి గర్భగుడిలో దివ్య అలంకరణ రూపాన్ని భక్తులు దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటం, శ్రీ బాలకృష్ణుని అలంకార ఏర్పాట్లతో పాటు, సంక్రాంతి ప్రత్యేక వేదికల్ని మందిరం ఆవరణలో ఏర్పాటు చేశారు. కంచరపాలెం పోలీసు స్టేషను నుంచి సిబ్బంది భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించారు. మాధవధార ప్రాంత ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. మాధవధార కొండపైన సింహాచల ఉపదేవాలయమైన శ్రీ వేణుగోపాల మందిరంలో వేడుకలు శాస్త్రోక్తంగా జరిపారు. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారంలో కొలువైన స్వామివారిని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. కూటమి నాయకులు కొయిలాడ వెంకటేశ్వరరావు, బొడ్డేటి మోహన్, ఎస్.రఘునాథ్, పడాల పరమేశ్వరరావు తదితరులు ఉన్నారు. అల్లిపురం వెంకటేశ్వరమెట్ట బల్లిగిరి వెంకటేశ్వర స్వామి సన్నిధి భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని వజ్రకవచంతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం సుందరంగా వివిధ సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ మండపంలో నెలకొల్పారు. కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మీ దర్శించున్నారు. ఆలయ ఈఓ రమాబాయి పర్యవేక్షణలో భక్తులు దర్శనానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. అంబికాబాగ్‌లోని సీతారామ చంద్ర స్వామి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. కంచరపాలెం పరిసర ప్రాంతాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతమ్మధార, సీతంపేట ప్రాంతాల్లోని రామాలయాల్లో అఖండ భజనలు నిర్వహించారు. నక్కవానిపాలెం రామాలయం భక్తులతో కిక్కిరిసింది. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆలయాన్ని సందర్శించారు.

బాధిత కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం, ఉద్యోగం


లావణ్య కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు


శాంతి పార్థివ దేహం వద్ద టీడీపీ నాయకుడు గండిబాబ్జి తదితరులు

అక్కయ్యపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తిరుపతి తొక్కిసలాటలో మృతి చెందిన లావణ్య స్వాతి పార్థివదేహానికి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. లావణ్య కుటుంబ సభ్యులకు రూ.25 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కుటుంబానికి తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పి దహన సంస్కారం నిమిత్తం ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని అందించారు. సీతమ్మధార మండల తహసీల్దార్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్, ఉత్తర నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శాంతి మృతదేహానికి నివాళులు

కంచరపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన కంచరపాలెం వాసి కండిపిల్లి శాంతి మృతదేహం శుక్రవారం ఆమె స్వగ్రామానికి తరలించడంతో అక్కడికి వెళ్లిన టీడీపీ, బీజేపీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఇందిరానగర్ మెయిన్ రోడ్డులో శాంతి మృతదేహానికి ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, టీడీపీ పార్లమెంట్ విశాఖ అధ్యక్షుడు గండిబాబ్జి హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు సూచన మేరకు పార్టీ నాయకులు, పెద్దలు శాంతి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు గొర్లె అప్పారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మార్చి 8న విశాఖ నుంచి సాహసయాత్ర


సమావేశంలో మాట్లాడుతున్న భరద్వాజ్ దయాల

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన సాహసీకుడు భరద్వాజ్ దయాల మరోసారి ప్రపంచ యాత్రకు సిద్ధమయ్యారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విశాఖ నుంచి బయలుదేరుతున్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. '10 లక్షల మంది అద్భుత మహిళలు' అనే నినాదంతో తన యాత్రను ప్రారంభిస్తున్నానన్నారు. ప్రపంచంలోని ఏడు ఖండాలు, 195 దేశాల్లో పర్యటిస్తానన్నారు. ఈ పర్యటనలో పది లక్షల అద్భుతమైన మహిళల ఫోటోలను చిత్రీకరిస్తానని తెలిపారు. ప్రపంచంలో సగం జనాభాగా ఉన్న మహిళలు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఎన్నో ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారన్నారు. ఈ అంశాలను ఫోటోల ద్వారా ప్రపంచానికి తెలియజేస్తానన్నారు.

కిటకిటలాడిన ద్వారకా కాంప్లెక్సు

... 5వ పేజీ తరువాయి

శ్రీకాకుళం, విజయనగరం నాన్‌స్టాప్ సర్వీసుల కౌంటర్లు ఎక్కువ రద్దీగా ఉన్నాయి.

174 ప్రత్యేక సర్వీసులు

ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు శుక్రవారం 174 ప్రత్యేక సర్వీస్‌లు నడిపారు. దూర ప్రాంతాలైన హైదరాబాద్ 22, విజయవాడ 35, రాజమండ్రి 21, కాకినాడ 19, అమలాపురం 2, భీమవరానికి 2 ప్రత్యేక సర్వీసులు నడిపారు. అలాగే జోన్ పరిధిలోని పార్వతీపురం 10, రాజాం 5, పాలకొండ 5, శ్రీకాకుళం 20, ఇచ్ఛాపురం 10, టెక్కలి 8, పాతపట్నం 2, సోంపేట 7, మందస 2, నరసన్నపేట 4 చొప్పున ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేశారు. శని, ఆదివారాల్లో మరింత రద్దీ ఉండవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు బస్సులు సమకూర్చుకుంటున్నట్టు రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు. ప్రయాణికుల డిమాండ్ ఉంటే రాత్రి కూడా బస్సులు నడుపుతామని పేర్కొన్నారు.

రైళ్లకు పెరిగిన తాకిడి

... 5వ పేజీ తరువాయి

స్టేషన్‌కు చేరుకోవడంతో ఎనిమిదో నంబరు ప్లాట్‌ఫారం జాతర వాతావరణం కనిపించింది. రైలు ప్లాట్‌ఫారం పైకి చేరిన వెంటనే ప్రయాణికులు ఒకేసారి బోగీల్లో ఎక్కేందుకు యత్నించడంతో కొద్దిపాటి తొక్కిసలాట జరిగింది. దీంతో పిల్లాపాపలతో ఉన్నవారు ఇబ్బందిపడ్డారు.ఈ నేపథ్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రయాణికులు క్రమపద్ధతిలో కోచ్‌లోకి ప్రవేశించే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. రత్నాచల్‌తో పాటు సికింద్రాబాద్ వైపు వెళ్లే గోదావరి, విశాఖ, గరీబ్‌రథ్, నాందేడ్, కాచీగూడ, ఫలక్‌నుమా, కోణార్క్, ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లు, హౌరా వెళ్లే ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, మెయిల్, ఫలక్‌నుమా, కోరమండల్, యశ్వంత్‌పూర్ వంటి రెగ్యులర్ (ప్రతిరోజు) రైళ్లు, చెన్నై వెళ్లే మెయిల్, బొకారో, బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, హౌరా-యశ్వంతపూర్ వంటివి కిటకిటలాడాయి.

కిక్కిరిసిన బొకారో ఎక్స్‌ప్రెస్

సంక్రాంతి ప్రయాణికులతోపాటు శబరిమలై భక్తుల తాకిడి కూడా తోడవడంతో బొకారో ఎక్స్‌ప్రెస్ (13351) అత్యంత రద్దీగా కనిపించింది. ఈ రైల్లో రిజర్వేషన్ కోచ్‌లు సాధారణ బోగీలను తలపించాయి. ఏసీ కోచ్‌లలోనూ దాదాపు అదే పరిస్థితి ఏర్పడింది. నిరీక్షణ జాబితా టికెట్లు పొంది ప్రయాణ సమయానికి బెర్తు ఖరారు కాని వారు జరిమానా చెల్లించేందుకు సిద్ధం కావడంతో ఏసీ కోచ్‌లలోనూ పరిమితికి మించి ప్రయాణించారు.

'యాజమాన్యాల నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు'



ధర్నా శిబిరంలో మాట్లాడుతున్న ఎం.వి.ఎస్.శర్మ

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి కారణంగా పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ ఎల్‌ఐసీ బిల్డింగ్ ఆవరణలో ఇన్సూరెన్సు కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్‌ఐసీ పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ వేతన సవరణ ఫలాన్ని పెన్షనర్లకు వర్తిస్తూ అప్డేషన్ ఆఫ్ పెన్షన్, పళ్ల జబ్బులు, వయోభారం వలన కలిగే జబ్బులు, వినికిడి సమస్యలకు వాడే ఇంప్లాంట్స్ లాంటి వాటినీ కవర్ చేస్తూ మెడిక్లెయిమ్ విస్తరణ, ఆస్పత్రికి వెళ్లకుండా వాడవలసిన మందులు, వైద్య ఖర్చుల కోసం క్యాష్ మెడికల్ బెనిఫిట్ వంటి సమస్యలు ఉన్నాయన్నారు. అనంతరం సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదప్రసాద్ దాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల నాయకులు ఎస్.కృష్ణమూర్తి, బి.బి.గణేష్, జి.వరప్రసాద్, ఐసీఈయూ నాయకులు స్కాలన్‌రాజు, సత్యబాబు, రవికుమార్, బీటీప్రసాద్, ఎ.ఎస్.శేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగుల సమస్యలపై దృష్టి నిలపాలి'


నిరసన నినాదాలు చేస్తున్న ఎస్టీయూ ప్రతినిధులు

డాబాగార్డెన్స్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.పైడిరాజు అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్‌లోని నెల్లూరు మెస్‌లో విశాఖ జిల్లా ఎస్టీయూ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏల విడుదలలో ద్రోహం చేసిందన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకుని ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి పూర్తిమద్దతు ఇచ్చారని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిమానాన్ని పొందాలని కోరారు. జీఓ నం 117 రద్దు నిర్ణయంతో ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆదరణ కల్పించే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులుగా చుక్కల స్వామిని ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమంది పైడిరాజు, జగదీష్‌బాబు, సునీత, రామకృష్ణ, స్వామినాయుడు, జి.వరహాలు దొర, ఉపాధ్యాయుడు కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

అక్కయ్యపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : డైమండ్‌పార్కు జంక్షన్‌లోని సాయిరాం పార్లర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పార్లర్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని పార్లర్ అధినేత తాళ్ళూరి సత్యనారాయణ కుమారుడు బాలచంద్ర ప్రారంభించారు. ఈ మేరకు సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో పాటు వినియోగదారులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి కంటి సంరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు కంటి సమస్యలు లేకుండా నగరంలోని విజన్ ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజన్ ఐ కేర్ ఆసుపత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ రామచంద్రారెడ్డి, ఏఆర్ గోవింద్, సీనియర్ ఆప్తమాలజిస్ట్ ఉదయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీకి ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థుల ఎంపిక


ఎంపికైనవారిని అభినందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం స్పోర్ట్సు జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ టోర్నీలో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ జట్టుకు ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థులు ఎన్.భాను సతీష్, దివ్యాన్షు ప్రకాష్ ఎంపికయ్యారు. ఈ నెల 16 నుంచి చెన్నైలోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాసులో జరిగే ఈ టోర్నీలో ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్న వీరిని ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు శుక్రవారం తన చాంబర్‌లో అభినందించారు. ఏఎంసి స్పోర్ట్సు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.సునీల్‌కుమార్, ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ఎంఎస్ఎన్.పాత్రుడు వారిని అభినందించారు.

అంధ మహిళలకు ఏసీఏ సాయం

జాతీయ అంధ మహిళల క్రికెట్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టుకు ఆంధ్ర క్రికెట్ సంఘం ఆర్థిక సహకారం అందించింది. జట్టు సభ్యులు శుక్రవారం ఏసీఏ కార్యదర్శి సానా సతీష్‌బాబును కలిశారు. కొచ్చిన్‌లో జరిగే ఈ టోర్నీలో పాల్గొనేందుకు విమాన చార్జీలను అందించారు. విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, సభ్యులు అజయ్‌కుమార్‌రెడ్డి, సురవరపు రామన్ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఏసీఏ ప్రతినిధి దంతు గౌర్ విష్ణుతేజ్, టీమిండియా క్రికెటర్ శ్రీకర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

అర్చరీ టోర్నీకి జిల్లా జట్టు

రాష్ట్ర స్థాయి జూనియర్ బాలురు, బాలికల విలువిద్య చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి విశాఖ జిల్లా జట్టును శుక్రవారం ప్రకటించారు. సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ రౌండ్ ఈవెంట్లలో ప్రతిభ చూపిన 11 మందిని ఎంపిక చేశామని అర్చరీ సంఘం ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు. ఈ నెల 23 నుంచి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొంటారని పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు వారిని అభినందించారు.



స్కూల్ గేమ్స్ క్రికెట్ టోర్నీ విజేత విశాఖ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర క్రికెట్ టోర్నీలో విశాఖ జట్టు చాంపియన్‌గా నిలిచింది. శుక్రవారం గుంటూరు నాగార్జున వర్సిటీలో జరిగిన ఫైనల్స్‌లో విశాఖ 60 పరుగుల తేడాతో కడపపై విజయం సాధించింది. విశాఖ జట్టులో ఎ.దేవసిస్, కోవెట్, సిహెచ్.మోహిత్, వై.సాయి అద్భుతంగా రాణించి జాతీయ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. చాంపియన్ ట్రోఫీని సాధించిన ఆటగాళ్లను, కోచ్ సునంతను ఎస్‌జీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ప్రేమ్‌కుమార్, వి.దేముడు అభినందించారు.

కైలాసగిరిపై బ్యాటర్లీ కార్ల దోపిడీ

... 5వ పేజీ తరువాయి

సంస్థకే వస్తుంది. లేదంటే వేలం వేసి ఇచ్చినట్టయితే పోటీ వల్ల ఎక్కువ ఆదాయం వస్తుంది.

వేలం వేయాలని డిమాండ్

కైలాసగిరిపై బ్యాటరీ కార్ల వల్ల వీఎంఆర్‌డీఏ ఆదాయం కోల్పోతున్నదని, వాటికి వేలం వేయాలని వీఎంఆర్‌డీఏ అధికారులను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కోరారు. ప్రస్తుతం అనుమతి పొందిన వారిలో ఒకరు బ్యాటరీ కారు నడపడం లేదని ఆరోపించారు.

షోకాజ్ నోటీసుల జారీ

- విశ్వనాథన్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

బ్యాటరీ కార్లు నడపడానికి అనుమతి తీసుకున్న వారికి ప్రస్తుతం షోకాజ్ నోటీసు జారీ చేశాము. వారి నుంచి వివరణ తీసుకుంటాము. ఆదాయ వివరాలు పూర్తిగా తెలుసుకొని తదుపరి చర్యలు తీసుకుంటాము.

ఇంటర్‌లో సంస్కరణలు మంచివే, కానీ...

... 5వ పేజీ తరువాయి

విద్యా శాఖ ఆదేశాలకు లోబడే జరుగుతుంది. అయితే జాతీయ స్థాయిలో కేంద్రం అమలుచేస్తున్న నూతన విద్యా విధానం అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధానం ఏపీలో వచ్చే ఏడాది నుంచి ప్రవేశపెట్టేందుకు సంస్కరణలు అమలుచేస్తున్నారు. కొత్త విధానం వల్ల ప్రశ్నపత్రంలో సంక్షిప్త ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. నూతన విధానం వల్ల పిల్లలపై భారం తగ్గుతుందని నారాయణ విద్యా సంస్థల ఏజీఎం రామలింగేశ్వర రావు అన్నారు.

రెండేళ్లకు ఓసారి పరీక్షల వల్ల ఇబ్బందే..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పిల్లలకు రెండేళ్లకొకసారి పరీక్షల వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయనే వాదనను ప్రభుత్వ లెక్చరర్లు వినిపిస్తున్నారు. ఏటా పరీక్షలంటేనే కొందరు పిల్లలు చదవడం లేదని, పది రోజుల ముందు పుస్తకాలు తీస్తుంటారని గుర్తుచేశారు. అటువంటిది రెండో ఏడాది చివరిలో పరీక్షలు రాయడానికి ఇబ్బంది పడతారంటున్నారు. పిల్లలపై ఒత్తిడి తగ్గించడం మంచిదేకానీ ముందుగా వారిలో కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా పాఠశాల విద్యాశాఖలో సంస్కరణలు అమలుచేసి, తరువాత ఇంటర్‌లో సంస్కరణలు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు.

మూడు సబ్జెక్టులకు ముప్పు?

ఇంటర్‌లో సంస్కరణల వల్ల లాంగ్వేజస్‌కు కొంత ఇబ్బంది వస్తోందని భాషా అధ్యాపకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఫస్ట్ లాంగ్వేజ్‌గా ఇంగ్లీషు యథావిధిగా ఉంటుంది. రెండో లాంగ్వేజ్‌గా ఏపీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తెలుగు, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంవత్సరాల్లో సంస్కృతం, అక్కడక్కడా హిందీ తీసుకుంటున్నారు. వచ్చే ఏడాది నుంచి అమలుచేయనున్న సంస్కరణల మేరకు సెకండ్ లాంగ్వేజ్ కింద తెలుగు/సంస్కృతం/హిందీలే కాకుండా ఫిజికల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ సైన్స్..ఇలా మరికొన్ని సబ్జెక్టులను ఆప్షన్‌గా తీసుకోవచ్చు. అదే జరిగితే కళాశాలల్లో తెలుగు/సంస్కృతం/హిందీ చదివే పిల్లల సంఖ్య తగ్గిపోతుందని తద్వారా తమ పోస్టులకు ముప్పు ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.

సంస్కరణలు మంచివే

ప్రస్తుతం ఇంటర్‌లో ప్రథమ ఏడాదిలో ఐదు పేపర్లు, రెండో సంవత్సరంలో ఐదు పేపర్లు ఉన్నాయి. ప్రతి సబ్జెక్టుకు 100 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నాం. సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ద్వితీయ ఏడాదిలో 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉన్నాయి. నూతన విధానం వల్ల ప్రథమ ఏడాది పరీక్షలు ఉండవు. ద్వితీయ ఏడాది ఐదు సబ్జెక్టులకు సంబంధించి 500 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి సబ్జెక్టులో 80 మార్కులకు థియరీ, 20 మార్కులకు ఇంటర్నల్ అసెస్‌మెంట్ ఉంటుంది. ఈ విధానం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది.

- మురళీధర్, ఆర్ఐవో, విశాఖపట్నం



వినాయకనగర్ ఉడా కాలనీ ఆలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు (ఇన్‌సెట్లో) వెంకటేశ్వరస్వామి



కూర్మన్నపాలెం : గ్రీన్ సిటీలో ఉత్తర ద్వార దర్శనంలో శ్రీవారు



అగనంపూడి : శాంతినగర్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హరినామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

- వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు
- తెల్లవారుజాము 3 నుంచే ఉత్తర ద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు
- మధ్యాహ్నం వరకూ రద్దీ

గాజువాక, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని అన్ని వైష్ణవ, రామాలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు శుక్రవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున మూడు నుంచే భక్తులు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాల వద్ద బారులు తీరారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము 3 నుంచి ఉదయం 11 వరకూ రద్దీ కొనసాగింది. గాజువాక పట్టణంలో ఉన్న వినాయకనగర్ ఉడాకాలనీ మామిడితోట వెంటేశ్వర స్వామి ఆలయానికి భారీగా భక్తులు చేరుకోవడంతో కిలోమీటరున్నర మేర క్యూ నెలకొంది.

కూర్మన్నపాలెం : వైష్ణవ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. 88వ వార్డు గ్రీన్ సిటీలో ఉన్న శ్రీదేవి,భూదేవి సమేత వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున 4 నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఇరగవరపు వాసుస్వామి, శ్రీధర్‌స్వామి,చక్రపాణి స్వామి శ్రీవారికి బంగారు వెండి ఆభరణాలతో విశేష అలంకరణ చేసి, శేష వాహనంపై అధిష్టింపజేశారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.అనంతరం లక్ష తులసి పూజ, అన్నమాచార్యుల భక్తి గీతాలు నిర్వహించారు. పురవీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ బండి సురేశ్‌కుమార్, వీవీ కృష్ణారావు, పద్మావతి, రాజ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, సునీల్, గణేశ్ పాల్గొన్నారు. అలాగే 87వ వార్డు కణితి పద్మశాలి వీధి ఉమా మార్కండేయస్వామి ఆలయంలో సామూహిక క్షీరాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. లక్ష్మీపురం, రాజులపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలోనూ భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.

అగనంపూడి : జీవీఎంసీ 79వ వార్డు శాంతినగర్‌లో ఉన్న కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. తెల్లవారుజామున నాలుగు నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త ఈకే చారి,ప్రతినిధులు మేడిశెట్టి ఉమామహేశ్వరావు, కృష్ణారావు, సాయిబ్‌నాయుడు, నరసింగరావు, తదితరులు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీల్లో ఉన్న రామాలయాల్లోనూ ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు.

అక్కిరెడ్డిపాలెం : షీలానగర్ ఎస్‌టీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్య క్షేత్రంతో పాటు బీహెచ్‌పీవీ ప్రసన్నగిరిపై ఉన్న వెంకటేశ్వర వినాయక స్వామి దేవస్థానం భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగాయి. ఎస్‌టీబీఎల్ దివ్య క్షేత్రంలో వేకువజామున ఆలయ ప్రధానార్చకుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వేద పండితులు స్వామివారిని పంచామృతాలతో అభిషేకించి, ప్రత్యేక పూలు, నగలతో అలంకరించారు. ఎస్‌టీబీఎల్ చైర్మన్ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు దంపతులు ఉత్తర ద్వారంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన తరువాత భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించారు. శ్రీవారి దర్శనానికి పారిశ్రామిక ప్రాంతంలోని భక్తులు వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఎస్‌టీబీఎల్ ఆవరణం గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై ప్రముఖ కళాకారులతో కూచిపూడి నృతంతో పాటు కోలాటాలు, అన్నమయ్య సంకీర్తనలు ఏర్పాటు చేశారు. బీహెచ్ పీవీ ప్రసన్నగిరిపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధానర్చకుడు లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు.

సింధియా : పారిశ్రామిక ప్రాంతంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. షిప్ యార్డు న్యూ కాలనీలోని రామాలయంలో నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త, కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు శ్రీమన్నారాయునికి పాలాభిషేకం, 1000 కమలం పూలతో పూజలు చేశారు. సాయంత్రం పురవీధుల్లో స్వామివారి ఉరేగింపు చేపట్టారు.

పెదగంట్యాడ : జీవీఎంసీ 65వ వార్డు గరుడాద్రిపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుడు భక్తులకు ఉత్తర ద్వారం నుంచి దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి అభిషేకాలు జరిగాయి. అనంతరం తులసి మాలలతో అలంకరించారు. తరువాత భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.





ఎస్‌టీబీఎల్ తిరుమల బాలాజీ దివ్య క్షేత్రం వద్ద బారులు తీరిన భక్తులు, ఉత్తర ద్వారంలో ప్రసన్నగిరి వెంకటేశ్వరుడు

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

అగనంపూడి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు దరి చేరవని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. వార్డు పరిధిలోని దేశపాత్రునిపాలెంలో శుక్రవారం ఏర్పాటు చేసిన డ్రై డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా సీజనల్ జ్వరాలు, దోమలు వృద్ధి వల్ల మలేరియా, డెంగ్యూ వస్తున్నాయన్నారు. దోమల నివారణను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం ఆయన స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానటరీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

స్టీల్ క్లబ్ నూతన కార్యవర్గం

ఉక్కు టౌన్‌షిప్ , జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : స్టీల్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. 836 సభ్యులకు గాను 508 మంది ఓటుహక్కు వినియోగించుకున్నట్టు ఎన్నికల అధికారి బాబు నాయక్ తెలిపారు. కార్యదర్శిగా పెంటకోట రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా వై. రవికుమార్, కోశాధికారిగా డి. వేణుగోపాల్ ఎన్నికయ్యారు.

భెల్ హెచ్‌పీవీపీ ఈడీగా సుబ్రహ్మణ్యం

అక్కిరెడ్డిపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : భెల్ హెచ్‌పీవీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా జి. సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు జనరల్ మేనేజర్‌గా ఉన్న సుబ్రహ్మణ్యంను పదోన్నతిపై బెల్ యాజమాన్యం హెచ్‌పీవీపీకి పూర్తిస్థాయి ఈడీగా నియమించింది. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యంను గుర్తింపు కార్మిక సంఘ నాయకులు ఎస్. సాహు, కొల్లి దేముడు, బి భాస్కరరావు, రవీంద్రబాబు, పరిరక్షణా ఫ్రంట్ నాయకులు జీటీపీ ప్రకాశ్, ఉరుకూటి బాబూరావు, సనపల జగన్నాదరావు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. కర్మాగారంలో ఉన్న సమస్యలను వివరించారు.

గంగవరం పోర్టుకు పర్యావరణ అవార్డు

గాజువాక, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పోర్టు పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దినందుకు అదానీ గంగవరం పోర్టుకు ఎన్విరాన్‌మెంటల్ ఎక్సలెన్స్ ఛాంపియన్ అవార్డు లభించింది. కోల్‌కత్తాలో జరిగిన 18వ పర్యావరణ భాగస్వామ్య సదస్సులో ఈ పురస్కారాన్ని సంస్థ ప్రతినిధి అందుకున్నారు. ఉద్యోగులు, స్థానిక సంఘాల సహకరించడంతోనే ఈ అవార్డును దక్కించుకోగలిగామని అదానీ గంగవరం పోర్టు యజమాన్య ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

బకాయిల కోసం రిటైర్డు ఉద్యోగుల ఆందోళన

మల్కాపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ షిప్ యార్డు మెయిన్ గేటు వద్ద సంస్థ రిటైర్డ్ ఉద్యోగులు శుక్రవారం ఆందోళనకు దిగారు. సంఘం విశాఖ జిల్లా కార్యదర్శి ఎస్‌కే హుస్సేన్, షిప్ యార్డు మాజీ ఉద్యోగి యుఎస్ఎన్ వర్మ, ఎం. కుమార మంగళం మాట్లాడారు. 1997 నుంచి 2010 వరకు రెండుశాతం బకాయిలు ఇవ్వకుండా కోట్లాది రూపాయలను కోర్టు కేసుల కోసం ఖర్చు చేస్తున్నారని ఆక్షేపించారు. అతి తక్కువ పెన్షన్ ఎటూ చాలక, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న విశ్రాంత ఉద్యోగుల గోడును సంస్థ యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా ఆందోళన శిబిరం వద్దకు షిప్ యార్డు యాజమాన్యం తరుపున ఏజీఎం (హెచ్ఆర్) కోటేశ్వరరావు వచ్చి వారం రోజుల్లో సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

కణితి హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు



వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కూర్మన్నపాలెం,జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 87వ వార్డు కణితి హైస్కూల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంట, గొబ్బెమ్మలు, పొంగలి, చెరకు గడలు, రంగవల్లులు, హరిదాసు పాటలు, జానపద కోలాటాలు ఆటలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. పల్లె అందాలను గుర్తుకు తెచ్చేలా సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు అలరించారు. గొబ్బెమ్మలు, ఢూడూ బసవన్నలు, గంగిరెద్దులాటలతో పాఠశాల ఆవరణం పల్లె వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ బొండా జగన్,హెచ్ఎం బి. సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ సంక్రాంతి ఒకప్పుడు నెల రోజుల పండుగలా ఉండేదని, ప్రస్తుతం భోగి, సంక్రాంతి, కనుమగా మూడు రోజులకే పరిమితమయ్యిందన్నారు.అనంతరం ఉపాధ్యాయులు భోగి, సంక్రాంతి, కనుమ విశిష్టతను తెలిపారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : భెల్ హెచ్‌పీవీపీ హార్ట్‌ఫుల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భెల్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కుమారుల క్రికెట్ పోటీలను శుక్రవారం 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ప్రారంభించారు. భెల్ క్రీడామైదానంలో ఈ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహసంబంధాలు పెంపొందిందేందుకు దోహదపడతాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 8 జట్లు పాల్గొంటున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు జె. రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్‌మాస్టర్ రమేశ్, ఎస్ఎస్ రవి, పసుపులేటి శ్రీనివాస్, ఎం. కుమార్, అమర్‌తో పాటు కార్మిక సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

అంతిమ యాత్రకు వాహనం

పెందుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): అనాథలు, అభాగ్యుల మరణ సమయంలో దహనక్రియలకు ఇబ్బందులను గుర్తించిన పెందుర్తిలోని సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాడి శ్రీను దాతల సహకారంతో రూ.5 లక్షలతో అంతిమయాత్ర వాహనాన్ని సమకూర్చారు. శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో డీఆర్ఎస్ షాపింగ్ మాల్ అధినేత దాడి రమణచిట్టి ఈ వాహనాన్ని ప్రారంభించారు. పెంటకోట గణేశ్, శ్రీను సోదరులు రూ.60 వేల విలువైన ఫ్రీజర్ బాక్స్‌ను సమకూర్చారు. తిమ్మ నారాయణ తేజ, గణేశ్, నవీన్, సురేశ్, ఉమాశంకర్, చిరంజీవి పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **గేమ్ ఛేంజర్:** మెలోడి, సంగం, శరత్, జగదాంబ, శారద, రమాదేవి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, కామేశ్వరి, కిన్నెర, గోకుల్, శ్రీరామ, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), నరసింహ, శ్రీనరసింహ, సుకన్య, సౌజన్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), కన్య కాంప్లెక్స్ మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), రాములమ్మ, తాతా, గణేష్, సప్తగిరి (తగరపువలస), నటరాజ్-1,2 (పెందుర్తి)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 34, టమాటా 14, వంకాయలు (తెలుపు) 28,వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 56, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 46, బీరకాయలు 58, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 16, క్యాబేజి 18, క్యారెట్ 40 దొండకాయలు 50, బంగాళ దుంపలు 26,అరటికాయ (పె)7,మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)48, బరబాటి 50, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34 దోస కాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 340, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 54, పొటల్స్ 80, కీర దోస 36,కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 46, చిలగడదుంపలు 44, కంద 70, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 34, ఆగాకార దేశవాలి 100 , ఆగాకర హైబ్రిడ్ 100,కూరపెండలం 44, బ్రకోలి 80, నూల్‌కోల్ 34, పనసపొట్టు 200, కొండ ఉసిరి 55, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 34, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	102
లైవ్ ధర	122
విత్ స్కిన్	214
స్కిన్‌లెస్	224

శ్రీవారి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

పెందుర్తి/పెందుర్తిరూరల్/వేపగుంట/ఎన్ఏడీ జంక్షన్/గోపాలపట్నం/మల్కాపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం భక్తుల గోవింద నామస్మరణతో శ్రీవారి ఆలయాలు మారుమోగాయి. ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన వెంకటరమణుడిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పెందుర్తి, వేపగుంట, ఎన్ఏడీ జంక్షన్, గోపాలపట్నం, మల్కాపురం ప్రాంతాల్లోని ఆలయాలను సుందరంగా అలంకరించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనానికి పక్కాగా ఏర్పాట్లు చేశారు. పెందుర్తి వెంకటాద్రి శిఖరంపై ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యుల పర్యవేక్షణలో రుత్వికులు వేద మంత్రాల పఠనంతో సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి అనంతరం వివిధ సేవలు ఆచరించారు. బంగారు ఆభరణాలతో అలంకార భూషితుడైన దేవేరులను ముత్యాలపల్లకిలో ఆసీనులను చేసి గర్భాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు చేశారు. ఏకాదశి అమృతమడియల్లో ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారంలో ప్రవేశింపజేశారు. అనంతరం పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వేదికలో భక్తులకు శ్రీవారి ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు.



గోపాలపట్నం వద్ద కొత్తపల్లిలో ప్రసన్న వెంకటేశ్వర స్వామికి అలంకరణ

శ్రీవారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. గర్భాలయంలో స్వామి మూలవిరాట్టుకు వజ్ర కవచధారణ చేసి తిరుప్పావై పఠించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే వెంకటాద్రికి భక్తులు పోటెత్తారు. పలువురు మెట్లమార్గంలో కాలినడకన స్వామి వారిని దర్శించుకున్నారు. సుమారు 50 వేల మంది దర్శించుకున్నారని ఆలయ వర్గాలు తెలిపాయి. ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పించారు. సరిపల్లిలో భక్తులు సీతారాముల ప్రతిమతో నగర సంకీర్తన చేశారు. రామాలయంలో ఏకాహం నిర్వహించారు పాత పెందుర్తి రామాలయం, రాంపురంలోని సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ఉత్తరద్వార దర్శనం కల్పించారు. మండలంలోని పలు ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించారు. గవరపాలెంలోని శ్రీకృష్ణ దేవాలయంలో ఉత్సవమూర్తులను అలంకరించి విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపైన వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేపగుంట బీసీ కాలనీలోని వెంకటేశ్వరాలయం, భరత్‌నగర్ దరి లక్ష్మీనరసింహనగర్ శ్రీగోపీజనవల్లభ స్వామి ఆలయంలో వేడుకలు జరిగాయి. విమానగనగర్‌లో ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పారిశ్రామిక ప్రాంతంలో స్వామివారికి భక్తులే పాలాభిషేకం చేశారు. ప్రకాశనగర్, జనతాకాలనీ, ములగాడ హౌసింగ్‌కాలనీ, చింతామణి ఆలయాల్లో దర్శనాలకు నిర్వాహకులు పక్కాగా ఏర్పాట్లు చేశారు.



మల్కాపురం సమీపంలోని ప్రకాశనగర్‌లో పూల అలంకరణలో వెంకటేశ్వరస్వామి



నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపై వజ్ర కవచ ధారణలో కల్యాణ వెంకటేశ్వరస్వామి



ఉత్తర ద్వార దర్శనానికి వెంకటాద్రి శిఖరంపై బారులు తీరిన భక్తులు

'పండుగల విశిష్టత విద్యార్థులకు చెప్పాలి'

వేపగుంట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆర్.ఆర్.వి.పురంలో ఉన్న ఆక్వార్స్ క్యాంపస్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పండుగల విశిష్టత, వాటి పరమార్థాన్ని వివరించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. కార్పొరేటర్ రాపర్తి కన్నా, ఆక్వార్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఈడీ ఎస్.రాహుల్, క్యాంపస్ కో-ఆర్డినేటర్ జీవీఎస్ భగవాన్, డైరెక్టర్ హర్షలత చిరంజీవి పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్టు

సబ్బవరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బాలికను కిడ్నాప్ చేసి, మూడు నెలల నుంచి తప్పించుకు తిరుగుతున్న నిందితుడ్ని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పరవాడ డీఎస్పీ సత్యనారాయణ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. సబ్బవరం మండలం గంగవరం గ్రామానికి చెందిన తమ కుమార్తె (14) కనిపించడం లేదంటూ తల్లిదండ్రులు గత ఏడాది అక్టోబరు 21 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యంగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పతివాడ మహేశ్ అనే వ్యక్తి (విజయనగరం పట్టణంలోని సాలిపేటకు చెందిన ఇతను కొంతకాలం నుంచి గంగవరంలో ఎక్స్‌కవేటర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు) బాలికను బైక్‌పై తీసుకుపోయినట్టు సీసీ కెమెరాల పుటేజీ ద్వారా గుర్తించారు. అనంతరం అదృశ్యం కేసును కిడ్నాప్ కేసుగా మార్చారు. నిందితుడి బంధువులు, స్నేహితుల ఫోన్లపై నిఘా పెట్టారు. మహేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు మకాం మారుస్తూ, వేరే వ్యక్తుల ఫోన్ల నుంచి బంధువులకు వాట్సాప్ కాల్స్ చేస్తూ పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఇటీవల తన పేరుతో సిమ్ తీసుకుని మొబైల్ ఫోన్ వాడుతున్నట్టు పోలీసులు గుర్తించారు. సాంకేతికత సాయంతో పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈవిషయం తెలుసుకున్న మహేశ్ శుక్రవారం బాలికను గ్రామానికి సమీపంలో విడిచిపెట్టి పారిపోతుండగా అనకపల్లి వద్ద పోలీసులు పట్టుకున్నారు.బాలికను విచారించగా.. మహేశ్ తనను పెళ్లి చేసుకున్నాడని, శారీరకంగా ఒక్కటయ్యామని చెప్పింది. దీంతో నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు అత్యాచారం, బాల్య వివాహాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. బాలికను తీసుకెళ్లడానికి సహకరించిన ఆమె పెద్దమ్మ కుమారుడు పరారీలో ఉన్నాడు.బాలిక తనతో పాటు ఇంటిలో నుంచి 30 తులాల బంగారం తీసుకెళ్లలేదని తమ విచారణలో తేలిందని, ఆ బంగారాన్ని బాలిక పెద్దమ్మ కుమారుడు చోరీ చేసినట్టు నిర్ధారణ అయ్యిందని డీఎస్పీ చెప్పారు.

వైరస్‌పై విద్యార్థులకు అవగాహన

మల్కాపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 61వ వార్డు ఇండస్ట్రియల్ కాలనీలో ఉన్న జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెచ్ఎంపీవీ వైరస్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. సెయింట్ ఆన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బీవీ రాజు మాట్లాడుతూ ఈ వైరస్ 2 నుంచి 12 సంవత్సరాలు, 60 సంవత్సరాల పైబడిన వారికి సోకే అవకాశం ఉందన్నారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. మాస్క్ వేసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వైద్యులను సంప్రదించడం చేయాలని సూచించారు.



మాట్లాడుతున్న సెయింట్ ఆన్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజు

కేన్సర్ రోగికి ఆర్థిక సాయం



బాధితుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ఎన్.ఎ.డి.జంక్షన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న కాకానీనగర్ పదో వీధిలో నివాసం ఉంటున్న ఎం.సత్యనారాయణకు రూ.2 లక్షల సీఎం ఆర్థిక సాయాన్ని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చెక్కు రూపంలో శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు. ఆగనంపుడిలోని టాటా కేన్సర్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో ముఖ్యమంత్రికి దరఖాస్తు చేసుకున్నారు. కార్పొరేటర్ బొమ్మిడి రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం
దేవదాయ ధర్మదాయ శాఖ, జింక్ ఏరియా, గాజువాక, విశాఖపట్నం

టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం సిటీ గాజువాక జింక్ ఏరియా నందు **శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం** కు సంబంధించిన కళ్యాణమండపంను అప్పగింత తేది నుండి 2 సంవత్సరముల కాలముదకు (ఎలా ఉన్న మండపమును అలా సంవత్సరం ఒక్కసారి అద్దె చెల్లింపు పద్దతిపై) లైసెన్సు హక్కు ఇచ్చుటకు **తేది.25-01-2025 ఉదయం 10.30** లకు దేవస్థానం నందు దేవదాయ ధర్మదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో సీల్డు టెండరు-కమ్-బహిరంగ వేలము పాట నిర్వహించబడును. ఈ వేలంపాటలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ (www.eprocurement.gov.in) ద్వారా కూడా పాల్గొనవచ్చును.

వ.నెం.	వేలం వివరములు	ప్రథమ ధరావత్తు	లైసెన్సు కాలము
1	కళ్యాణ మండపము పొడవు x వెడల్పు 89 x 28	రూ.1,00,000/-	1-2-2025 నుండి 31-01-2027 వరకు (2 సం||రముల కాల పరిమితి)

ముఖ్య షరతులు : 1. టెండర్ అప్లికేషన్లు తేది.20-01-2025 నుండి 24-01-2025 వరకు విక్రయించబడును. 2. సీల్డు టెండర్లు తేది.25-01-2025 ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు దేవస్థానం కార్యాలయం నందు టెండరు బాక్సులో వేయవలెను. [illegible] 3. ఈ వేలంపాటలో పాల్గొనదలచువారు [illegible] రూ.1 లక్ష డి.డి. [illegible] ఫోను నెం.7989709244 సంప్రదించవలెను.

విశాఖపట్నం
తేది.10-01-2025
కార్యనిర్వాహణాధికారి

ANDHRA JYOTHI CLASSIFIEDS

SHOP FOR SALE

★ **Shop for Sale** 266 sft. (10x26) in gated community having 384 Flats, G/F, Happy Homes, Old ITI Jn., Rate 28 Lakhs. Cont.: 89856 72299

AJV_205212

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సింహాచలేశుడికి వైకుంఠ శోభ



అప్పన్నను ఉత్తర ద్వారంలో దర్శించుకుంటున్న అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యేలు గంటా, గణబాబు



ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన సింహాచలేశుడు

- వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తులు
- ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన స్వామివారు
- సింహగిరిపై భక్త జన సందోహం

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. స్వామిని ఉత్తర ద్వారంలో దర్శించుకునేందుకు తెల్లవారుజామునుంచే బారులు తీరారు. సింహాచలానికి గురువారం అర్ధరాత్రి నుంచి భక్తుల తాకిడి మొదలయింది. మురళీనగర్‌లోని వైభవ వెంకటేశ్వరస్వామి, రుషికొండ వెంకటేశ్వరాలయం, ఇసుకకొండ సత్యనారాయణస్వామి ఆలయం, అంబికా బాగ్ ఆలయాల్లో స్వామి ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భక్తులు కిలోమీటర్ల కొద్దీ క్యూలైన్లలో నిల్చొని స్వామిని దర్శించుకుని తరించారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



తిరువీధిలో అప్పన్నకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు, ఈవో త్రినాథరావు





మురళీనగర్ వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



ఇసుక కొండ శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో...



ప్రత్యేక అలంకరణలో నాయుడుతోట వెంకన్న



అంబికా బాగ్ రామాలయంలో...



పద్మనాభంలోని అనంతపద్మనాభుడు



పల్లకీ సేవలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు



సింహాచలం తొలి పావంచా వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు



అంబికాబాగ్‌లో చిన్నారుల కోలాటం



ఎంఎంటీసీ కాలనీ త్రిమూర్తిక ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

ఆర్టీసీ బస్ పాస్ కౌంటర్లకు సెలవు

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా మంగళ, బుధవారాలు బస్‌పాస్ కౌంటర్లకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆర్టీసీ ఆర్ఎం బి.అప్పలనాయుడు శుక్రవారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆది, సోమవారాలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పనిచేస్తాయన్నారు.

నేటి నుంచి జూనియర్ కళాశాలలకు సెలవులు

మద్దిలపాలెం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జూనియర్ కళాశాలలకు శనివారం నుంచి సంక్రాంతి సెలవులను బోర్డు ప్రకటించిందని ఆర్ఐవో మురళీధర్ తెలిపారు. ఈనెల 18 వరకు సెలవులని, 19న ఆదివారం కావడంతో 20న కళాశాలలు పునఃప్రారంభమవుతాయని తెలిపారు. జిల్లాలోని జూనియర్ కళాశాలలు కచ్చితంగా సెలవులు పాటించాలని, ప్రైవేటు కళాశాలలు తరగతులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

నృసింహ దీక్షల విరమణ రేపు

సింహాచలం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నృసింహ దీక్షలను భక్తులు ఈనెల 12న విరమించనున్నారు. గత ఏడాది డిసెంబరు 2 మండల దీక్షలు, 12న ద్వితింశతి దీక్షలు ప్రారంభమయ్యాయి. విరమణ సందర్భంగా దేవస్థానం బస్సుల్లో ఉచిత ప్రయాణం, ముందురోజు వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామని ఈఓ తెలిపారు. ప్రత్యేక శాంతి హోమాన్ని నిర్వహిస్తామని, శ్రీగోకులం వేదిక వద్ద తిరుముడులను సమర్పించాలన్నారు.

బోసియా చాంపియన్‌షిప్ పోటీలతో మనోధైర్యం

- వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ ఎన్ఎస్ రాజా

గాజువాక, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల్లో మానసిక ఉల్లాసం, మనోధైర్యాన్ని నింపేందుకు బోసియా చాంపియన్ షిప్ పోటీలు దోహదపడతాయని వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎస్.ఎస్.రాజా పేర్కొన్నారు. మెడ్‌టెక్ జోన్‌లో శుక్రవారం జాతీయస్థాయి బోసియా చాంపియన్ షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవకాశం ఉన్న చోట ఈ పోటీలు విరివిగా నిర్వహించాలన్నారు. ఇక్కడ పోటీలు ఏర్పాటు చేసి దివ్యాంగులకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెడ్‌టెక్ ఎండీ జితేంద్రశర్మ, అశోక్ బేడీ, బోషియా జాతీయ చైర్మన్ జస్ప్రీత్ సింగ్, అధ్యక్షుడు షమీందర్‌సింగ్, రామన్‌సుబ్బారావు, గురుచరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులతో మాట్లాడుతున్న వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ ఎస్ఎస్ రాజా



పోటీల్లో తలపడుతున్న దివ్యాంగులు

పారిశ్రామిక పురోగతిలో మెడ్‌టెక్ కీలకం

వైద్య సాంకేతికత, పారిశ్రామిక ప్రగతిలో ఏపీ మెడ్‌టెక్ కీలక పాత్ర పోషిస్తుందని రాజా పేర్కొన్నారు. మెడ్‌టెక్‌లో చేపడుతున్న పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ద్వారా దేశానికి అందుతున్న సేవలను కొనియాడారు. సంస్థ ఎండీ డాక్టర్ జితేంద్ర శర్మను అభినందించారు.

వెలవెలబోతున్న పర్యాటక ప్రదర్శన

- ఖాళీగా స్టాళ్లు.. కానరాని అధికారులు

విశాఖపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ట్రావెల్ మార్ట్ ఆర్కే బీచ్‌లో శుక్రవారం ప్రారంభించిన పర్యాటక ప్రదర్శన వెలవెలబోతోంది. విశ్వప్రియ ఫంక్షన్ హాలు ఎదురుగా బీచ్‌లో 10, 11, 12 తేదీల్లో పర్యాటక ప్రదర్శనను శుక్రవారం సాయంత్రం సన్‌రే రిసార్ట్ ప్రతినిధి రాజాబాబు ప్రారంభించారు. ఆయన వచ్చిన సమయంలో నిర్వాహకులు నలుగురైదుగురు తప్ప ఎవరూ లేరు. వివిధ రాష్ట్రాల పర్యాటక సంస్థలను ఆహ్వానించారు. ఏపీ టూరిజం తరఫున స్టాల్ ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు, సిబ్బంది లేరు. కనీసం ప్రచారానికి సంబంధించిన కరపత్రాలు కూడా పెట్టలేదు. నగరంలోనే నిర్వహిస్తున్న ప్రదర్శనపై పర్యాటక శాఖ చూపుతున్న నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. ఆ శాఖ అధికారుల్లో ఇంకా మార్పు రాకపోవడం గమనార్హం. వి శాఖ ఉత్సవ్‌పైనా శ్రద్ధ చూపలేదు. అంతా ఎవరి సేవలో తరిస్తున్నారో మరి.!



వెలవెలబోతున్న స్టాళ్లు

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సింహాచలేశుడిని ఉత్తర ద్వారంలో దర్శించుకున్న ప్రముఖులు అనంతరం అంతరాలయంలో స్వామి మూలవిరాట్టును దర్శించుకున్న వారిలో దేవాలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఆనందగజపతి సతీమణి సుధాగజపతిరాజు, కుమార్తె ఊర్మిళాగజపతి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ పీవీజీఆర్ నాయుడు(గణబాబు), వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, తదితరులున్నారు. అశోక్ గజపతిరాజు, ప్రజాప్రతినిధులకు ఈవో వేంద్ర త్రినాథరావు, ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అండాళ్ అమ్మవారి దర్శనం తరువాత వారికి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

సింహాద్రి రెండో యూనిట్‌లో విద్యుదుత్పత్తి పునరుద్ధరణ

పరవాడ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రంలోని 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్‌లో ఉత్పత్తిని శుక్రవారం పునరుద్ధరించారు. వార్షిక నిర్వహణ పనుల నిమిత్తం గత ఏడాది నవంబరులో షట్‌డౌన్ చేశారు. నిర్వహణ, మరమ్మతులు చేశారు. ప్రస్తుతం ప్లాంట్‌లోని అన్ని (నాలుగు) యూనిట్‌లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నదని అధికారులు తెలిపారు.

భవిష్యత్తుపై బెంగతో యువకుడి ఆత్మహత్య

ఎండాడ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): చదివింది గుర్తుండకపోవడం, పరీక్షల్లో వరుసగా తప్పుతుండడంతో భవిష్యత్తుపై బెంగతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నా డు. ఈ సంఘటన ఎండాడలో గురువారం రాత్రి జరిగింది. పీఎంపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎండాడ సాయి శేషాద్రి రెసిడెన్సీ ఫ్లాట్ నంబరు 203లో నివసిస్తున్న ఏలపర్తి సుధీర్(19) డిప్లమో చదువుతున్నాడు. వరుసగా మూడేళ్ల నుం చి పరీక్షల్లో ఫెయిలవుతుండడంతో భవిష్యత్తుపై బెంగ పెట్టుకున్నాడు. ఎప్పటిలానే గురువారం రాత్రి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి తన గదిలోకి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం బయటకు రాకపోవడంతో పగలగొట్టి చూసేసరికి ఉరివేసుకుని మృతిచెందాడు. కాంట్రాక్టర్‌గా చేస్తున్న సుధీర్ తండ్రి ఏలపర్తి మోహన్ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సుధీర్ మృతదేహం

గంజాయి కేసులో నిందితుడికి జైలు, జరిమానా

విశాఖపట్నం లీగల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో పట్టుబడిన నిందితుడికి మూడేళ్ల జైలు, రూ. 10వేలు జరిమానా విధిస్తూ ఒకటో ప్రధాన మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎం.వెంకటరమణ గురువారం తీర్పు చెప్పారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీఎస్ఎన్ ప్రసాద్ అందించిన వివరాలిలా ఉన్నాయి. ఆరిలోవ దుర్గానగర్‌కు చెందిన పొక్కుల శ్రీనివాస్(33) వద్ద గంజాయి ఉన్నట్టు సమాచారం అందడంతో 2018 డిసెంబరు 7న పోలీసులు పరిశీలించారు. నాలుగు ప్యాకెట్లలో ఎనిమిది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

కంటైనర్లలో తరలిస్తున్న 37 గోవుల గుర్తింపు

పెందుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రెండు కంటైనర్లలో గోవులను అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించిన పెందుర్తి పోలీసులు వాటికి విముక్తి కల్పించారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి, విజయనగరం జిల్లా మానాపురం నుంచి రెండు కంటైనర్లలో గోవులను తరలిస్తున్నారన్న సమాచారంతో సీఐ పినగాడి హైవే వద్ద మాటు వేశారు. కంటైనర్లు అడ్డుకుని తనిఖీ చేయగా, 37 గోవులు గుర్తించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, ఓ వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. కంటైనర్లు తమిళనాడు వెళ్తున్నట్లు తెలిసిందన్నారు. గోవులను భోగాపురంలోని గోశాలకు తరలించామన్నారు. నిందితులను అదపులోకి తీసుకుని, పరారైన వ్యక్తి కోసం గాలిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్

Trust - Growth

(Regd.No.614, APMACS Act, 1995)

(H.O) D.NO. 49-34-22, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530 016 ఫోన్ : 0891 - 2562731

నోటిఫికేషన్

కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, విశాఖపట్నం

పాలకవర్గం తేది.10.01.2025 న పంపిన ఆదేశముల మేరకు 3 (ముగ్గురు) బ్యాంక్ డైరెక్టర్లను ఎన్నుకొనుటకు నేను ఎన్నికల అధికారిగా నియమించబడినాను.

పై బ్యాంక్ మెంబర్లకు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ఈ క్రింది వివరించిన ప్రకారము బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నిక కార్యక్రమము నిర్వహించబడును. (ఎన్నికల తేది.28.02.2025)

1. ఎన్నిక జరుగవలసిన డైరెక్టర్ల సంఖ్య	: 3(ముగ్గురు)
2. ఎన్నిక కాబడిన డైరెక్టర్ల కాల పరిమితి	: 5 సం.లు (01.03.2025 నుండి)
3. డైరెక్టరుగా ఎన్నిక కాబడుటకు కావలసిన అర్హతలు	: ఆంధ్రప్రదేశ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ యాక్టు 1995 మరియు బ్యాంక్ బైలాలో ప్రస్తావించబడిన విధంగా
4. నామినేషన్ పత్రము దాఖలు చేయవలసిన తేది, స్థలము, సమయం	: 17-02-2025 ఉదయం 10 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు సదరు బ్యాంక్ ప్రధాన కార్యాలయం (విశాఖపట్నం)లో ఎన్నికల అధికారికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను.
5. నామినేషన్ ఫీజు	: రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)
6. నామినేషన్ పత్రములు పరిశీలన	: 18-02-2025 ఉదయం 10 గం॥ల నుండి బ్యాంక్ ప్రధాన కార్యాలయం (విశాఖపట్నం) నందు
7. ఆమోదించిన నామినేషన్ పత్రముల ప్రకటన	: 19.02.2025 బ్యాంక్ ప్రధాన కార్యాలయం నందు
8. నామినేషన్ పత్రముల ఉపసంహరణ	: 20.02.2025 ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు బ్యాంక్ ప్రధాన కార్యాలయం (విశాఖపట్నం) నందు
9. నామినేషన్ పత్రముల నిఖర జాబిత ప్రకటన	: 21.02.2025 సాయంత్రం 5 గం॥ల తరువాత బ్యాంక్ ప్రధాన కార్యాలయం (విశాఖపట్నం) నందు, పోటీలేని పక్షములో అదేరోజు సాయంత్రం 6.00 గం॥లకు ఎన్నికల ఫలితాలు ప్రకటించబడును.
10. ఎన్నికల తేది	: 28.02.2025 ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు బ్యాంక్ ప్రధాన కార్యాలయం (విశాఖపట్నం) నందు
11. ఎన్నికల విధానం, ఓట్ల లెక్కింపు	: రహస్య బ్యాలెట్ పద్ధతిన 28.02.2025 తేదీన ఎన్నిక ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభించి, ఎన్నికల ఫలితాలు అదే రోజు ప్రకటించబడును.

సం/- కె.శంకర్
న్యాయవాది మరియు ఎన్నికల అధికారి
కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.
డోర్ నెం.49-34-22, (H.O) అక్కయ్యపాలెం, విశాఖపట్నం16.

విశాఖపట్నం
తేది.10.01.2025

షరతులు
1. నామినేషన్ పత్రములు ఎన్నికల అధికారికి దరఖాస్తు పెట్టుకొని ఉచితముగా పొందవచ్చును.
2. నామినేషన్ దాఖలు చేయువారు మరియు వారిని ప్రపోజ్ చేయువార్ల పేరు, ఎన్నికల అధికారి పబ్లిష్ చేసిన మెంబర్ల లిస్టులో ఉండవలెను.
3. డైరెక్టర్ల ఎన్నికలు The A.P. Mutually Aided Co-Operative Societies Act, 1995 మరియు బ్యాంక్ బైలా మేరకు జరుపబడును.
4. ఓటు చేయుటకు అర్హత పొందిన మెంబర్ల జాబితా కావలసిన యెడల రూ.2,500/- (అక్షరాల రెండు వేల ఐదు వందల రూపాయలు) రుసుము చెల్లించి, నామినేషన్ల ఖరారు కాబడిన తుది జాబితాలోని అభ్యర్ధులు మాత్రమే ఎన్నికల అధికారి నుండి పొందవచ్చును.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగాస్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 29.01.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 29.01.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపులతో)

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) M/s ఇన్ఫినిటి షిప్పింగ్ & ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం: 7-5-42, 1వ అంతస్తు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఎదురుగా, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (2) శ్రీ. నరవ రాజశేఖర్, తండ్రి: ఎస్ అప్పారావు, ఎమ్‌విపి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఎల్‌ఐజి-4, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (3). శ్రీ. నరవ అప్పారావు, తండ్రి: లేటు గురువులు, డి.నెం: 14-15-17/3, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. (4). శ్రీమతి. నరవ అనురాధ, భర్త: ఎస్ అప్పారావు, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. (5). శ్రీమతి. పి పి హేమ శ్రీదేవి, భర్త: పి ఆర్ జె శ్రీనివాస రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (6). శ్రీ. పి ఆర్ జె శ్రీనివాస రాజు, తండ్రి: పి హరినాథ రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (7). శ్రీమతి. నరవ సుధా రాణి, భర్త: ఎన్ రాజ శేఖర్, ఎమ్‌విపి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఎల్‌ఐజి-4, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (8). శ్రీమతి. చిట్టూరి జానకీరామ్, భర్త: సిహెచ్ ఎస్ ఆర్ ప్రసాద్, డి.నెం: 10-3-8/51, ఫ్లాట్ నెం 508, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. (9). శ్రీమతి. డి లక్ష్మి దేవి, భర్త: దంతులూరి వెంకట రామరాజు, ఫ్లాట్ నెం. 2, డి.నెం.7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (10). శ్రీ. డి వెంకట రామ రాజు, తండ్రి: సూర్యనారాయణ, ఫ్లాట్ నెం. 2, డి.నెం.7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (11). శ్రీమతి. పేరిచర్ల వెంకట సుబ్బలక్ష్మి, భర్త: పి హరినాథ రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (12). శ్రీ. పేరిచర్ల హరినాథ రాజు, తండ్రి: శ్రీ పి జోగి రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
బకాయి మొత్తం: తేది. 30.11.2024 నాటికి బకాయి రూ. 36,05,24,350.70 (అక్షరాల ముప్పై ఆరు కోట్ల ఐదు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల యాభై రూపాయలు మరియు డెబ్బై పైసలు) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

జివిఎమ్‌సి, విశాఖపట్నం-530001, వెలంపేట, బ్యారక్స్ గ్రౌండ్స్ దగ్గర, కల్లుపాకలు ఏరియా, బౌదార రోడ్డు, మార్కెట్ వార్డు, బ్లాక్ నెం. 5, టిఎస్ నెం. 137/సి, డి.నెం: 27-20-21, శ్రీ. ఎస్ అప్పారావుకు చెందిన 251.01 చ॥గ॥ స్థలం ఏరియా, 2702 చ॥అ॥ నిర్మాణపు ఏరియా, బిల్డింగ్ ఫ్రంట్ ఎండ్‌లో ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్ + ఒక గౌడౌన్ గల రెసిడెన్షియల్ కాంప్లెక్స్, స్థలానికి హద్దులు: తూర్పు: కె కాళిదాస్ & ఇతరులకు చెందిన ఇల్లు, పడమర: ఇతర పార్టీ యొక్క ఆస్తి & 4వ పార్టీ యొక్క ఎస్ వెంకట రమణ డి షెడ్యూలు ఆస్తి (ప్లాన్‌లోని సి మార్క్ ఆస్తి), ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఉమ్మడి కాలువ. Latitude & Longitude: 17.448138, 82.509887. (సేల్ డీడ్ నెం. 1667/2007 తేది: 12.04.2007)

రిజర్వు ధర: రూ. 95,40,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,54,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

2 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). శ్రీమతి చంద్ర కళ యల్లా, భర్త: వై. సుబ్బారావు, ఫ్లాట్ నెం.45, సమీప డోర్ నెం. 73-123, ఫ్లాట్ నెం.401 & 402, 3వ అంతస్తు, మహాలక్ష్మి కృష్ణ రెసిడెన్సీ, సన్‌షైన్ డ్రై క్లీనర్స్ ఎదురుగా, బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530041. (2). శ్రీ యల్లా సుబ్బారావు, తండ్రి: వై. రాధాకృష్ణ, ఫ్లాట్ నెం.5, సమీప డోర్ నెం. 73-123, ఫ్లాట్ నెం.401 & 402, 3వ అంతస్తు, మహాలక్ష్మి కృష్ణ రెసిడెన్సీ, సన్‌షైన్ డ్రై క్లీనర్స్ ఎదురుగా, బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530041.
బకాయి మొత్తం: తేది. 31.12.2024 నాటికి బకాయి రూ. 63,26,883.18/- (అక్షరాల అరవై మూడు లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై మూడు రూపాయలు మరియు పద్దెనిమిది పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, జివిఎమ్‌సి బక్కన్నపాలెం గ్రామ పరిధి, ప్లాట్ నెం. 45, సర్వే నెం. 74/1, మొత్తం 500 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 37.5 చ॥గ॥ లేదా 31.35 చ॥మీ॥ వాటాతో "మహాలక్ష్మి కృష్ణ రెసిడెన్సీ", 3వ అంతస్తునందు నిర్మాణపు ఏరియా 983 చ॥అ॥ (కామన్ ఏరియాలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం.401 మరియు మొత్తం 500 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 24.8 చ॥గ॥ లేదా 20.732 చ॥మీ॥ వాటాతో కలిగి 3వ అంతస్తునందు 650 చ॥అ॥ నిర్మాణపు ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం.402. మొత్తం విస్తీర్ణం 2 ఫ్లాట్ల్‌ప్లింత్ ఏరియా 1633 చ॥అ॥ (కామన్ ఏరియాలు కలుపుకొని), 2 కారు పార్కింగ్ ఏరియా స్టిల్ట్ ఫ్లోర్‌లో 200 చ॥అ॥. రిజిస్టర్డు సేల్‌డీడ్ నెం. 996/2018 ప్రకారం శ్రీమతి చంద్రకళ యల్లా పేరునగలదు. స్థలానికి హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు (90 చ॥అ॥ లేదా 27.43 మీ॥), దక్షిణం: ప్లాట్ నెం. 44 (90 చ॥అ॥ లేదా 27.43 మీ॥), ఉత్తరం: 30 అ॥ వెడల్పు రోడ్డు (50 చ॥అ॥ లేదా 15.24 మీ॥), దక్షిణం: ప్లాట్ నెం.50 (50 చ॥అ॥ లేదా 15.24 మీ॥). 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.401 & 402 (మొత్తం ప్లింత్ ఏరియా 1633 చ॥అ॥) లకు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్ట్, దక్షిణం: శూన్యాకాశం.

రిజర్వు ధర: రూ. 50,10,000/- ధరావత్తు సొమ్ము: రూ. 5,01,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 60,000/-

3 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) శ్రీమతి కిలారి లక్ష్మి జగదీశ్వరీ (సహ-ఋణగ్రహీత మరియు కె. నాగేశ్వరరావు యొక్క చట్టబద్ధమైన వారసురాలు), డి.నెం. 4-6/12, లక్ష్మీపురం గ్రామం, వేపగుంట దగ్గర, పెందుర్తి మండలం, విశాఖపట్నం-530047. (2) మాస్టర్ కిలారి పి. రామచరణ్ (కె. నాగేశ్వరరావు యొక్క కుమారుడు మరియు చట్టబద్ధమైన వారసుడు), డి.నెం. 4-6/12, లక్ష్మీపురం గ్రామం, వేపగుంట దగ్గర, పెందుర్తి మండలం, విశాఖపట్నం-530047. (3) కిలారి మేఘన ప్రసన్న (కె. నాగేశ్వరరావు యొక్క కుమార్తె మరియు చట్టబద్ధమైన వారసురాలు), డి.నెం.4-6/12, లక్ష్మీపురం గ్రామం, వేపగుంట దగ్గర, పెందుర్తి మండలం, విశాఖపట్నం-530047. బకాయి మొత్తం: తేది. 31.12.2024 నాటికి బకాయి రూ.31,27,691-77/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల తొంభై ఒకటి రూపాయలు మరియు డెబ్బై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

(పెందుర్తి జాయింట్ ఎస్ఆర్ఒ, రిజిస్టర్డు సేల్‌డీడ్ నెం. 1418/2014 ప్రకారం శ్రీ కిలారి నాగేశ్వరరావు మరియు శ్రీమతి కిలారి లక్ష్మి జగదీశ్వరీ పేరున గల ఆస్తి). విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి ఎస్ఆర్ఒ, లక్ష్మీపురం గ్రామం, ఎస్. నెం. 27/6, 27/5A, అసెస్‌మెంట్ నెం. 100009/71960, డి.నెం. 4-12/6 లోని మొత్తం 118.41 చ॥గ॥ లేదా 99.00 చ॥మీ॥ స్థలంతో అందులోని గ్రౌండ్ ఫ్లోర్ 800 చ॥అ॥, 1వ అంతస్తు 800 చ॥అ॥ కలిగిన ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: ఎస్ఎస్‌ఎస్ఎల్‌డి భవాని ఇల్లు (డి.నెం. 4-12/5), దక్షిణం: శ్రీ ఎస్‌కెఎస్ బాపురావు స్థలం, పడమర: శ్రీ ఎస్‌కెఎస్ బాపురావు స్థలం, ఉత్తరం: వేపగుంట నుండి పినగాడి ఆర్అండ్‌బి వరకు 40 అ॥ రోడ్డు.

రిజర్వు ధర: రూ. 49,55,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,95,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను చయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 08-01-2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా